




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 249 | ది. 11-12-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 249 | Date : 11-12-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


# ప్రజలు మెచ్చే పాలన అందివ్వాలి

## మంత్రులు, కార్యదర్శులు, హెచ్వోడీల సమావేశంలో ప్రారంభ ఉపన్యాసంలో సీఎం చంద్రబాబు

- ప్రజల కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చండి
- మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం
- వినూత్న ఆలోచనలతో ప్రజలకు సేవలు... అభివృద్ధి పనులు
- చాలా శాఖలు గాడిన పడ్డాయి... ఇంకొన్ని మరింత గేరప్ కావాలి
- రాష్ట్రానికున్న అప్పులన్నింటినీ రీ-షెడ్యూల్ చేస్తున్నాం
- ఏపీ బ్రాండ్ తిరిగి తెచ్చాం... పెట్టుబడులు వచ్చాయి

**అమరావతి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ప్రజలు మెచ్చే పాలన అందించే దిశగా ప్రతి విభాగం, ప్రతి అధికారి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీల కాన్ఫరెన్సు జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులు హాజరయ్యారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. అలాగే మూడు, నాలుగు త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్సు అంశాలపై సూచనలు చేశారు. దీంతో పాటు సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారంపై హెచ్‌ఓడీలకు సీఎం సూచనలు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వాటి ఫలితాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ..'18 నెలల పాలను సమీక్షించుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి చర్చించకుని ఆ దిశగా అందరూ పని చేయాలి. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది... ప్రజలు మెచ్చే పాలన అందించాలి. ఫైళు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారంతో






డేటా లేక్ వ్యవస్థ సిద్ధం అయ్యింది. ఈ సమాచారంతో ఇకపై డేటా డ్రివెన్ గవర్నెన్స్ దిశగా అందరూ పని చేయాలి. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులు వేస్తోంది. అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. విశాఖలో 1 గిగా వాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ప్రధానిని మైక్రో సాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కలిశారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమని చెప్పారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చు. ప్రజల అవసరాల కోసం రాజ్యాంగాన్నే చాలాసార్లు సవరణలు చేశారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ ఆఫీసులకు వచ్చే పరిస్థితి ఉండకూడదు. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరే పరిస్థితి రావాలి. గత పాలకులు పూర్తిగా కేంద్ర ప్రాయోజిత పథకాలను అస్తవ్యస్తం చేశారు. గత ప్రభుత్వం అవలంభించిన విధానాలతో కేంద్ర ప్రభుత్వం ఏకంగా నిబంధనలే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకా లను తిరిగి పునరుద్దరిం చాం. వీటిని మరింత సమర్ధవంతంగా వినియో గించుకోవాలి. గత పాల కుల నిర్వాకం వల్ల ఏపీ బ్రాండ్ దెబ్బతింది. దాని వల్ల అభివృద్ధి ఆగిపోయిం ది. ఆదాయం తగ్గింది. క్రెడిట్ రేటింగ్ తగ్గిపోవ టం వల్ల వడ్డీల భారం పెరిగింది. ఇప్పుడు ఉన్న అప్పును, వడ్డీలను రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి. అన్ని ప్రభుత్వ శాఖలూ, విభాగాలు ఆడిట్ పరిధిలోకి రావాల్సిందే. ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి సుపరిపాలన, అభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ హామీ ఇచ్చాం. ఆ దిశగా పాలన సాగేలా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ పని చేయాలి"అని సీఎం స్పష్టం చేశారు.

**విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం..** 'స్వర్ణాంధ్ర విజన్ యూనిట్లను రేషనలైజ్ చేసి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో అవసరమైనట్టుగా విధులు చేపట్టేలా మార్చుకుందాం. ప్రతీ ప్రభుత్వ శాఖ ఓ మంచి ఫలితాల కోసమే పనిచేస్తోంది. ఆ ప్రయోజనాలు ప్రజలకు తెలియాలి. విద్య, విద్యుత్, నీటి భద్రత, వ్యవసాయం, వైద్యం సహా వివిధ శాఖల్లో సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలపై భారం పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే... సంస్కరణల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా చూస్తున్నాం. పీపీఏలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్లు ప్రజా ధనం దుర్వినియోగం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్ లో యూనిట్ విద్యుత్ ను రూ.5.19 చొప్పున కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు దానిని రూ.4.92కు తగ్గించాం. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చింది. కానీ దీని వల్ల ప్రజలపై భారం పడుతుంది. అందువల్ల ఈఆర్సీ సూచనల అమల ఆలోచన చేయడం లేదు. ప్రజలపై భారం వేయకూడదని నిర్ణయించాం. విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లల్లో విద్యుత్ కొనుగోలు ధరను రూ. 4కు తగ్గించేలా కృషి చేస్తున్నాం. అందరం కలిసి సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం. ఒక్క పెన్షన్లలోనే ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లకు పైగా పేదలకు పంపిణీ చేశాం. ఏపీ బ్రాండ్ అనేది చాలా స్ట్రాంగ్ బ్రాండ్. గత పాలకుల వల్ల ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ బ్రాండ్ తిరిగి తీసుకురాగలిగాం. విశాఖ సదస్సులో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. మన యువతకు ఉద్యోగాలు కూడా వస్తాయి. ఎప్పటికప్పుడు ఎస్ఐపీబీలు పెట్టుకుని పెట్టుబడులకు ఆమోదం తెలుపుతున్నాం. మొదటి త్రైమాసికంలో 12.02 శాతం గ్రోత్ రేట్ వచ్చింది. రెండో త్రైమాసికంలో 11.28 శాతం వృద్ధి నమోదు అయ్యింది. 8.70 శాతం జాతీయ సగటు కంటే ఎక్కువ ప్రగతి సాధించగలిగాం. ఇక భవిష్యత్ కాలానికి 17.11 శాతం లక్ష్యంగా పెట్టుకున్నాం. నీటి భద్రత విషయంలో ముందు చూపుతో పని చేశాం. సాగు నీటి ప్రాజెక్టుల్లో 944 టీఎంసీల నిల్వ చేసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం

- అప్పులు రీ-షెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది... ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది
- కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి... యూసీలు ఇవ్వండి
- మంత్రులు, అధికారులు ఫైళ్లను పెండింగులో పెట్టొద్దు
- పనితీరు మెరుగు పరుచుకోవాలంటూ మంత్రులు, అధికారులకు సీఎం దిశా నిర్దేశం
- మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతుల సమావేశంలో వివిధ శాఖలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు




**అమరావతి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీ-షెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పోరేషన్లు వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్‌ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహరశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు.

**ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు..** "ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ-ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి.

# ప్రమోషన్ల ఆనందం ప్రజలకు అందించే సేవల్లో కనబడాలి

- ఉద్యోగులు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలి
- పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికే నూతన సంస్కరణలు
- గత ప్రభుత్వంలో పోస్టింగ్ కీ, ప్రమోషన్ కీ ఓ రేటు కార్డు ఉండేది
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో మాటా-మంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** 'ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలు చేశాం.. మరిన్ని అమలు చేయబోతున్నామన్నారు. చట్టబద్ధంగా మీకు చేయగలిగినవన్నీ చేస్తామని తెలిపారు. ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పెండింగ్ ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. బుధవారం మంగళగిరిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బందితో మాటా మంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పల్లెలు బాగుంటే దేశం బాగుంటుంది. అందుకే గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పంచాయతీరాజ్ శాఖను ఎంచుకున్నా. అనుభవం ఉన్న అధికారి పర్యవేక్షణ కావాలని శశిభూషణ్ కుమార్ ని ప్రధాన కార్యదర్శిగా తీసుకున్నాం. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడా నా సొంత తెలివితేటలు వాడలేదు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు తీసుకోకుంటే ఒప్పు అన్న పరిస్థితులు ఎదురయ్యాయి. అందుకే నా పని నేను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాను. శశిభూషణ్ కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ లాంటి నిబద్ధతతో పని చేసే బలమైన అధికారులు నాతో ఉన్నారు. వారి అనుభవంతో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాం. గత ప్రభుత్వ పాలనలో చాలా అంశాల్లో పారదర్శకత లేదన్న విషయాన్ని వీరు నా దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు అభివృద్ధి చేయలేదు. కనీస మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించలేదు. ప్రతి పోస్టుకీ, బదిలీకి ఒక రేటు కార్డు ఉండేది. ఇలాంటి పరిస్థితులు పోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నా. మన వరకు ఉద్యోగులకు ఎంత పారదర్శకంగా వ్యవహరించగలమనే ఆలోచన చేశాం

**పూర్తి పారదర్శకంగా పదోన్నతులు..** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఔట్ సోర్సింగ్ తో కలిపి సుమారు రెండు లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరికి పదోన్నతులు కల్పించే వ్యవహారంలో కార్యాలయ అధికారులు వెన్నెముకలా నిలిచారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వ్యవస్థ ప్రక్షాళనకు సంస్కరణలు అవసరం అని వారు చెప్పేవారు.

# రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ యధాతధంగా కొనసాగుతుంది

- మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు నాయుడు హామీ
- ప్రజలు ఆందోళన చెందవద్దు - మంత్రి సుభాష్



**రామచంద్రపురం/అమరావతి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డిఎస్పీ ఆఫీస్ ) ఎట్టి పరిస్థితిలో యధాతధంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని , ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి

- జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగంతో మంత్రి లోకేష్ భేటీ



**శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ),డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అమరావతి లేదా విశాఖపట్నంలో జూమ్ సంస్థ ఆర్ అండ్ డి/ ఇంజనీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి. విశాఖపట్నంలో ఒక జీసీసీ (జిసిసి) ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. విద్యారంగం రిమోట్ లెర్నింగ్ లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైన విద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్ రూమ్ ల ఏర్పాటుకు సహకారం అందించండి. రాష్ట్రంలో టెలీ మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించండి.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పిద్దాం

- సచివాలయంలో జరిగిన తొలి మార్కెటింగ్ కమిటీ మీటింగ్ లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**అమరావతి,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఈవెంట్లు, ఉత్సవాలు, అడ్వర్ టైజ్ మెంట్ ల ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్ లోని పేషీలో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన పర్యాటక ప్రమోషన్, మార్కెటింగ్, ఈవెంట్స్, పండుగలు మరియు ప్రకటనల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి భేటీ జరిగింది. సమావేశంలో దాదాపు 25 కు పైగా అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మెగా ఈవెంట్లు, డిస్ట్రిక్ట్ ఈవెంట్లు, జాతీయ, అంతర్జాతీయ రోడ్డు షోలు,ఫెయిర్స్, సోషల్ మీడియా, బ్రాండింగ్ పార్ట్ నర్, హోర్డింగ్స్, డిజిటల్ అడ్వర్టైజ్ మెంట్, బ్రోచర్లు, వీడియోలు, డిజిటల్ కంటెంట్ తదితర రూపాల్లో రాష్ట్ర పర్యాటక రంగానికి, రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన అరకు చలి ఉత్సవ్, బెలూన్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, విజయవాడ ఉత్సవ్, కృష్ణవేణి సంగీత నీరాజనం తదితర అంశాలను గుర్తుచేశారు. అంతర్జాతీయ పర్యాటకులకు చేరువయ్యేలా ఉత్సవాల నిర్వహణ ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలకత్తా, హైదరాబాద్ లలో రోడ్డు షోలు నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లలో స్టాళ్ల నిర్వహణ మరింత సృజనాత్మకంగా, పర్యాటకులను, ఇన్వెస్టర్లను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. పర్యాటకుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని రూపాల్లో ప్రచారం చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఏపీకి రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాబోయే రోజుల్లో భారీగా ఈవెంట్లు నిర్వహిద్దామని ఏపీ పర్యాటక రంగాన్ని ప్రపంచానికి మరింతగా పరిచయం చేద్దామన్నారు.

## మార్నింగ్ వాకింగ్ లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



**తిరువూరు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మార్నింగ్ వాకింగ్లో . మెయిన్ రోడ్ లో తాపీ వర్కర్స్ తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, లో ఉన్న వారిని పరామర్శించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ విధంగా వైద్య సేవలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే డయాలసిస్ సెంటర్లో ఉన్న పేషెంట్లకు ప్రభుత్వం అందించే పదివేల రూపాయలు పెన్షన్ అందుతుందా అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే డయాలసిస్ సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది డయాలసిస్ పేషెంట్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకో వాలని హాస్పటల్ సూపరింటెండ్ డాక్టర్ భాను తేజకు తగుచూచన చేసిన ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయంలో ఎప్పటినుండో నిరుపయోగంగా పడి ఉన్న వాహనాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడి.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు వైద్య సేవలు అన్ని సౌకర్యాలు అందుతున్నాయని అంతా బాగుందని ఎమ్మెల్యే సూపరింటెండెంట్ డాక్టర్ భాను తేజని సిబ్బందిని అభినందించారు

## అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది: ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ విధ్వంస పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు గుడివాడ పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము కాగిత కృష్ణ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను గుడివాడ పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ముందుగా మండలంలోని వేమవరం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం గుడ్లవల్లేరు గూడూరు మండలాలను కలుపుతూ రూ.1.31 కోట్లతో నిర్మించే వేమవరం - నాగారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు రాము, కృష్ణ ప్రసాద్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి 11కోట్ల పంచాయతీ నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము పంపిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. నేతృత్వంలో ని పరిష్కరిస్తున్నట్లు ఎమ్మ గుడివాడ అభివృద్ధికి నాకు తోడుగా నిలుస్తున్న పొరుగు నియోజకవర్గాల శాసనసభ్యులు నాకు ఆత్మీయ మిత్రులైన వసంత కృష్ణ ప్రసాద్ కుమార్ రాజాలకు ఎమ్మెల్యే రాము కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా ఎక్కడా కనబడలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి,గూడూరు మండలం టీడీపీ చైర్మన్ పోతన స్వామి కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, అడుసుమిల్లి చిట్టిబాబు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం కొడాలి రామరాజు బెల్లంకొండ వీడుకొండలు కొండలమ్మ గుడి చైర్మన్ ఈదే మోహన్ కాగిత నరేంద్ర నాగేశ్వరరావు అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్ కుప్పినేని శేషవాని దివ్య చౌదరి అడపా బాబి,రంగబాబు పెన్నేరు రమేష్ బాలాజీ శివ రాజేష్ అట్లూరి స్వరూప్ గ్రామ నాయకులు సర్పంచ్ మన్యం పద్మావతి పార్టీ అధ్యక్షులు అంకాలరావు, కొండబాబు మాధవ, అమీన్, గౌరీ నరసింహారావు, నాగార్జున కాగిత శ్రీను ఆర్ అండ్ బి డిఇ రవి ఏ.ఈ నాగేశ్వరరావు.... పలువురు కూటమి శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## బంటుమిల్లిలో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం



**కృత్తివెన్ను,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** బంటుమిల్లి దుర్గా నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఒంటినిట్టాడు పూరిల్లు అగ్ని ప్రమాదానికి గురి అయింది కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు బంటుమిల్లి కోటేశ్వరరావు ( కోటి) అనే వ్యక్తి బుధవారం ఉదయం తన కుమారుడు శ్రీను భవాని మాల ఇరుముడులు కారణంగా కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక కనకదుర్గ టెంపుల్ వద్దకు వెళ్లారు విద్యుత్ వైర్ల నుండి షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి దగ్గర్లో ఉన్న ఓ వ్యక్తి అది గమనించి ఫైర్స్ సిబ్బందికి, ఇంటి యజమానికి సమాచారం అందించగా అప్పటికే ఇల్లు కాలి బూడిదయింది. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జి. ఆర్. మోహనరావు సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. అగ్ని బాధితుడు బంటుమిల్లి కోటేశ్వరరావు (కోటి) ఇంట్లో తన కుమారుడి భవాని మాల ఇరుముడి, మరియు పెళ్లి వేడుకలకు తెచ్చిన 3 లక్షల 50 వేలు నగదులో ఇరుముడి ఖర్చుల నిమిత్తం 20 వేలు ఖర్చు కాగా మిగిలిన 3 లక్షల 30 వేలు, ఐదు నవర్సల బంగారం, వెండి, ఇంటి సామాన్లు, మరియు కోటేశ్వరరావు, మంజు సంబంధించిన ప్రభుత్వ నివేసిన స్థల పట్టా, ఆధార్ కార్డు, పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్, గ్యాస్ పాసుబుక్, బ్యాంక్ పాస్ బుక్, వివిధ ఎల్ఐసి డాక్యుమెంట్లు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ప్రాణ నష్టం జరగలేదు. కట్టుకున్న బట్టలు తప్ప మరేమీ లేకుండా పోయిన బాధితులను చూసి స్థానికులు, చూపరులు సైతం వచ్చి బాధితులను ఓదార్చుతున్నారు. ప్రభుత్వము మరియు దాతలు ఏమైనా ముందుకు వచ్చి సహాయం చేయవలసిందిగా అగ్ని బాధితులు కోటి, లక్ష్మి, శ్రీను కోరుతున్నారు.

## సమస్యలు పరిష్కారించాలి

### -తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లిన కిసాన్ మోర్చా



**కాకినాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కాకినాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ వి. జితేంద్ర ను కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ల ధనరాజు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ప్రజాస మస్యలను తహశీల్దారుకు తెలియజేసారు.దీనిలో భాగంగా కేస్ట్ సర్టిఫికెట్స్ జారీ లో ఆలస్యం అవ్వడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పి వారిని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడమని చెప్పి కోరారు.దీనిపై తహశీల్దారు సానుకూలంగా స్పందించి వెను వెంటనే సిబ్బందిని పిలిచి వారి కి సూచనలు ఇచ్చి దీనిపై వెంటనే పరిష్కరించేలా చర్యలుతీసుకుంటామని తెలిపారు.

## బాల్య వివాహ ముక్తభారత్ పై అవగాహన సదస్సు




**కాకినాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక ఐడియల్ డిగ్రీ కళాశాలలో బాల్య వివాహ ముక్త భారత్ పై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మీ మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం ఈ ఏడాది నవంబర్ 27 నుండి 16 మార్చి 2026 వరకు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. బాల్యవివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు సాంఘిక దురాచారం, నేరమన్నారు. బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందన్నారు. బాలలను స్నేహ పూరిత వాతావరణంలో తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహం జరగడా నికి చేసే ఏ ప్రయత్నాన్నైనా ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన, సహకరించినా, 18 ఏళ్ళు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ, మానవహారం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కామరాజు, శైలజ, బాలల పరిరక్షణ సంరక్షణ అధికారులు కె. శ్రీనివాసరావు, జె. విజయ, ఎం. సుధాకర్, కౌన్సిలర్ బి.దుర్గారాణి, సోషల్ వర్కర్ ఎస్.చిన్నబాబు, క్రాప్ కోఆర్డినేటర్ దుర్గాభవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్మభూమి రుణం తీర్చుకుందాం

### నడుము కట్టిన తెలుగు తమ్ముళ్లు



**విస్సన్నపేట,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో ప్రధాన రహదారి గోతులు గుంటలు వర్షం పడితే మినీ చెరువులను తలపిస్తూ ఉండటంతో ప్రజల పడుతున్న ఇబ్బందులను చూసి తెలుగు తమ్ముళ్లు తమ వితరణకు శ్రీకారం చుట్టారు. టిడిపి యువ నాయకుడు కొత్తపల్లి మహేష్ మరియు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు తదితరులు తమ సొంత నిధులతో గ్రామంలో నీరు నిలవకుండా మన్నికైన గ్రావెల్ తో రహదారులు చదును చేయడం జరిగింది. సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణతో పాటు పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ మనమంతా ఒక కుటుంబం అని అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం జన్మించిన భూమిని మనం బాగు చేసుకోవడం అంటే మన ఇంటిని మనం బాగు చేసుకున్నట్లే అని నేను భావిస్తున్నానని చెప్పారు.

## టిడిపి జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య కు సన్మానం



**విస్సన్నపేట,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి క్రమశిక్షణ సంఘం చైర్మన్ వర్ల రామయ్య కు పట్టు వస్త్రాలు పట్టు శాలువాతో టిడిపి సీనియర్ నాయకులు ఆర్.బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఘన సన్మానం నిర్వహించారు. ప్రస్తుత సమకాలీన రాజకీయ పరిస్థితులను ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, విస్సన్నపేట మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, విసన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో బాలికలకు సమగ్ర వైద్య పరీక్షలు





**గన్నవరం,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం దావజీగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఎస్సీ మరియు బీసీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నిర్వహించిన తనిఖీ కార్యక్రమంలో భాగంగా, హాస్టళ్లలో నివసిస్తున్న బాలికల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు లి యార్లగడ్డ వెంకట్రావు గారులి గన్నవరం ప్రభుత్వ వైద్యశాల నుండి వైద్యులను పిలిపించి బాలికలకు వైద్య పరీక్షలు చేయించమని ఆదేశిం చడం జరిగింది.ఈ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం గన్నవరం మండలం లిఎండిఓ స్వర్ణలత లి పర్యవేక్షణలో గన్నవరం ప్రభుత్వ వైద్యులు దావజీగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఎస్సీ మరియు బీసీ సంక్షేమ హాస్టళ్లకు చేరుకుని బాలికలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహిం చారు.ఈ వైద్య పరీక్షల్లో బాలికల బరువు, రక్తహీనత, శారీరక ఎదుగు దల, కళ్ల చూపు, సాధారణ ఆరోగ్య సమస్యలు తదితర అంశాలను వైద్యులు సవివరంగా పరిశీలించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన బాలికలకు ఉచితంగా మాత్రలు, టానిక్స్ పంపిణీ చేయడంతో పాటు, పోషకాహారం తీసుకోవాల్సిన అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై వైద్యులు విలువైన ఆరోగ్య సూచనలు అందించారు. అదేవిధంగా హాస్టళ్లలో బాలికలకు అందుతున్న ఆహారం, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత అంశాలపై కూడా అధికారులు వివరాలు సేకరించి అవసరమైన సూచనలు చేశారు. బాలికల ఆరోగ్యం, భద్రత పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ హాస్టళ్లలో నివసించే విద్యార్థిని లకు అన్ని విధాలా మెరుగైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్టు ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. విద్యార్థినిల ఆరోగ్య భద్రత పట్ల ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనడానికి ఈ వైద్య పరీక్షల కార్యక్రమం మరో నిదర్శనంగా నిలిచింది.

## స్టేట్ గ్రంథాలయ మాజీ చైర్మన్ కు మాజీ ఎంపీపీ పరామర్శ



**విస్సన్నపేట,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గ్రంథాలయ ఆంధ్ర ప్రదేశ్ మాజీ చైర్మన్ జమల పూర్ణిమ ఇటీవల గుండె సంబంధిత శాస్త్ర నిర్వహించటంతో విసన్నపేట మాజీ ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు పరామర్శించారు.

## రైతు ప్రజా ఉద్యమం చేపడతాం




**తిరువూరు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** తిరువూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు రైతన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా. నిబంధనలు సడలించి , మొక్కజొన్న, పత్తి పంటల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన జిల్లా కార్యదర్శి ధోనెపూడి శంకర్.. కౌలు భూమి రైతులందరికీ అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని బ్యాంకు రుణాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నుండి నామ మాత్రమే సహాయం అందింది డబల్ ఇంజన్ అని చెప్పుకునే సర్కార్ రైతులకు పంట నష్టం పూర్తిగా చెల్లించలేకపోయింది 61 శాతం వ్యవసాయం చేస్తున్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టం అందించడంలో పూర్తి విఫలమైంది తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాలు తిరిగి రైతులతో కలిసి రైతు ప్రజా ఉద్యమాన్ని చేపడతామని దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ ను అవార్డుతో సత్కరించిన ఎమ్మెల్యే ముత్తా రాగమయి



**గిద్దలూరు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని కల్లూరు మండలంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు లో స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారిని జాతీయ ఉత్తమ సేవా పురస్కారం తో ఖమ్మం జిల్లా కల్లూరు తాలూకా కాంగ్రెస్ శాసనసభ్యులు ముత్తా రాగమ-యి, కల్లూరు ఏ ఎం సి ఛైర్మెన్ భాగం నీరజ, సత్తుపల్లి ఏఎంసి దోమ ఆనందబాబు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్స్ బొడ్డపాటి దాసు, ఎనుమల రుక్మిణి, తెల్లూరి చిన్న యేసు చేతుల మీదుగా శాలువా మెమెంటో తో ఘనంగా సత్కరించారు. అనంతరం కల్లూరు శాసనసభ్యులు ముత్తా రాగమయి మాట్లాడుతూ అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించే నారాయణరెడ్డి అన్న లాంటి వ్యక్తులను సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా నేను చేస్తున్నటువంటి ఇతోదిక సేవలను గుర్తించి నన్ను సత్కరించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారికి కల్లూరు ఎమ్మెల్యే ముత్త రాగమయి కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే నాగేశ్వరావు రెడ్డిని కలసిన చింతల, భాడిశ



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులలో భాగంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఏ.నాగేశ్వరావు రెడ్డి నీ పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ప్రధాన కార్యదర్శి బాడిశ కుటుంబరావు లు మర్యాద పూర్వకంగా కలిశారు.

## మనదంతా ఒకే కుటుంబం



**విస్సన్నపేట,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల మాజీ ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ దంపతులు జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ లు సంయుక్తంగా వైసీపీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డిని కలిశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆదేశాలతోనే విస్సన్నపేట మండల ఎంపీపీ ఎన్నిక జరుగుతుందని రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుంది అని చెప్పినట్లుగా మాజీ ఎంపీపీ పి ఎం వనజాక్షి దంపతులు చెప్పారు.

## ఉచిత ఇసుక పాలసీ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించడానికి జిల్లా స్థాయి ఇసుక కమిటీ పటిష్టమైన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కమిటీ చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించి ఉచిత ఇసుక పాలసీ టెండర్ల ప్రక్రియ అంశాలు కొత్త ఇసుక రీచ్ లు అప్రూవల్, కొత్త ఇసుక రీచులకు టెండర్ నోటిఫి కేషన్ జారీ ఇత్యాది అంశాలపై సమీక్షిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో సెమీ మేకనైజడ్ నాలుగు రీచ్ లకు టెండర్ల ప్రక్రియ ఈ నెల 12 నుండి నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. వీటిలో మెర్ల పాలెం,కపిలేశ్వరపురం ఆలమూరు,జొన్నాడ రీచులు ఉన్నాయన్నారు. టెండర్ దార్ల నియమ నిబంధనలు అర్హతలు, సాంకేతిక క్యాబబులిటీ, వార్షిక ఆదాయ విధానాలు లైసెన్సులు వాటిపై సమీక్షించి తగు సూచనలు చేశారు. స్టాక్ యార్డ్ లీజు అంశాలపై తహశీల్దార్లతో సర్టిఫికేషన్ చేయించాలని సూచిం చారు అదేవిధంగా లీజు దారుల నో అబ్జెక్షన్ ధ్రువపత్రాలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ కో ఆర్డినేట్స్ ఉండాలన్నారు ఏటిగట్లపై ఇసుక లోడుతో రాకపోకలు రవాణాను నిర్వ హించకుండా జల వనరుల శాఖ నిఘా ఉంచాలని, ప్రయాణం తగ్గుతుందనే ఉద్దేశంతో ఏటిగ ట్లపై ఇసుక లోడుతో రాకపోకలు సాగిస్తారని తద్వారా ఏటిగట్లు బలహీనపడే అవకాశం ఉంటుం దన్నారు. ప్రతిపాదిత నిర్దేశిత మార్గాలలోనే ఇసుక రవాణా జిపిఎస్ కో-ఆర్డినేట్స్ తో నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు బ్రిడ్జిలు వంతెనలు కండిషన్స్ ప్రకారం మాత్రమే వాహనాలు రాకపో కలు నిర్వహించాలన్నారు. ఈ నెల 12వ తేదీన ఈ నాలు గు రీచులకు టెండర్లు స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టరు వారి ఛాంబర్ నందు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు టెండర్లు దాఖలు చేయవచ్చునని 18 వ తేదీ టెండర్లు పరిశీలన అనంతరం అర్హత సాధించిన టెండర్ దారుల పేర్లతో తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ ఎల్ వంశీధర్ రెడ్డి, గోదావరి హెడ్ వర్క్స్ కార్యనిర్వాహక ఇంజనీర్ జి. శ్రీనివాస్, జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాసరావు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కో-ఆర్డినేటర్ సువిజయ్ జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఏవీఎస్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం - మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పేదల వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 44 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు రూ.నలభై లక్షల 639లు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నియోజకవ ర్గంలో ఇప్పటివరకు 905 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు రూ.7,34,14,265లు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు .సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం పేదలు సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.

## ప్రిలిమినరీ నోటిఫికేషన్ నేపధ్యంలో ప్రజల అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రత్యేక ఏర్పాటు

### డిప్యూటీ కమిషనర్ వెల్లడి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 10 (వార్తాప్రభ):** చందానగర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ నేపథ్యంలో ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను స్వీకరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు డిప్యూటీ కమిషనర్ డి.శశి రేఖ తెలిపారు. ఈ నెల 10 నుంచి 16 వరకు ప్రతి రోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు చందానగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో అభ్యంతరాల దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఈశ్వరమ్మ గెలుపు చాతకొండ ప్రగతికి మలుపు

### ప్రచారంలో దూసుకుపోతున్న వజ్జా ఈశ్వరి

### జోరుగా..హుషారుగా ఎన్నికల ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి) లక్ష్మీదేవిపల్లి, ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి చాతకొండ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జా ఈశ్వరి అన్నారు. చాతకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న వజ్జా ఈశ్వరి ప్రచారంలో ఒక్కో అడుగు ముందుకు వేస్తూ దూసుకుపోతున్నారు. అందరికి సుపరిచితురాలైన ఈశ్వరి గ్రామ ఓటర్లను తనదైన శైలిలో ఆకట్టుకుంటున్నారు. "ఉంగరం" గుర్తుతో పోటీ చేస్తున్న ఈశ్వరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆశీస్సులతో ఎన్నికల బరిలో దూసుకుపోతుంది. తన ప్యానెల్ అభ్యర్థులు, మద్దతు దారులతో కలిసి విస్తృతంగా చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తినైన తనను గెలిపిస్తే చాతకొండ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఉన్నత స్థానానికి తీసుకొచ్చే బాధ్యత తనదని, ఉంగరం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని, వీధిలైట్లు, డ్రైనేజీ, నీటి సమస్య, సీసీ రోడ్లల నిర్మాణాల కోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎటువంటి పక్షపాత వైఖరి లేకుండా కేవలం అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు జరిగేలా చూస్తానని, మీ ఊరి మనిషిగా చాతకొండ గ్రామ ప్రజలు తనను ఆదరించి, అభిమానించి మీ ఆశీర్వాదాన్ని, మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ బరిలో ఉన్న వార్డు సభ్యులు, మంద కమలయ్య (గాబ్రీయేలు), షేక్ షబానా, ఈసాల లత, వజ్జా రాజేశ్వరి, కోరం జ్యోతి, ఏర్పల సరితా దాస్, గుమ్మడి అనురాధ, వేముల శ్రీనివాస్, కోరం నర్సింహారావు, రామగిరి సాయిబాబు, బిఆర్ఎస్ నాయకులు శేషాద్రి వినోద్, మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఆంధ్ర శబరిమలైను దర్శించిన ప్రజ్ఞాన బాల సరస్వతి పీఠాధిపతులు

**రౌతులపూడి / శంఖవరం డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శంఖవరం మండలం భూపతిపాలెంలో 18 కొండల ఆవరణలో వెలసిన ఆంధ్ర శబరిమల అయ్యప్ప స్వామి శబరిమలై వెలిసిన 18 కొండల ఆవరణలో వివిధ ప్రాంతాల నుండి ఎంతోమంది భక్తిశ్రద్ధలతో భక్తులు రాకపోకలు సాగించడంలో అయ్యప్ప స్వామిని సందర్శించడం జరుగుతూ వస్తుంది పెనుగొండ వాసవి కన్యక పరమేశ్వరి పుణ్యక్షేత్రమైన పీఠాధిపతులు పరమ శ్రీ ప్రజ్ఞాన బాల



సరస్వతి పీఠాధిపతులు ఆంధ్ర శబరిమల పుణ్యక్షేత్రానికి సందర్శించి స్వామివారికి ప్రత్యేక నెయ్యి అభిషేకముతో పాటు పోలాభిషేకం చేయడం ఎంతో విశేషమని ఆంధ్ర శబరిమలై గురుస్వామి కుసుమంచి శ్రీనివాసరావు పాత్రికేయులకు తెలిపారు. ఎంతో మంది ఈ కార్యక్రమానికి 18 సంవత్సరాలు అయ్యప్ప స్వామి మాల పూర్తీ అయినా సందర్భంగా గుంటూరు,విజయవాడ నుండి ఇక్కడికి వచ్చి అయ్యప్పలకు 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొబ్బరి మొక్క ఇవ్వడం విశేషంగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు సందర్శించారు.

## పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు!!

● అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ నిఘా ● సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై స్పెషల్ ఫోకస్ ● రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన నిఘా పెట్టినట్లు తెలిపారు.

పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి) పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించామని, పంచాయతీ ఎన్నికలు గ్రామాల్లో సున్నితమైన అంశం కావడంతోపాటు రాజకీయాలకు అతీతంగా జరుగుతుండటంతో గొడవలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసు నిఘా 24/7 పనిచేస్తుందని తెలిపారు. మండలాల్లోని సమ్యస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రధాన దృష్టి సారించామని, మూడు విడతల్లో జరిగే పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఈసీ నిబంధనలు అమలయ్యేలా, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా, రాజకీయ, వ్యక్తిగత ఘర్షణలకు తావులేకుండా, పోలింగ్ రోజు

## నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ కు వినతి పత్రం సమర్పించిన పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10' (వార్తాప్రభ) :** నిషేధిత మాంజాను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే లాగా చేయాలని పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలకు కొందరు వ్యాపారస్తులు దొంగచాటుగా నిషేధిత చైనా మాంజాను (దారాన్ని) విక్రయిస్తున్నారని, దీని వల్ల రోడ్లపై వెళ్లే ద్విచక్ర వాహణ దారులకు, పక్షులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని, గతంలో ఒక మిలిటరీ అధికారి కూడా మాంజా దారంతో గొంతు తెగి చనిపోవడం జరిగిందని తెలిపారు, ఇటీవల హైదరాబాదులో కూడా ఇటువంటి సంఘటన జరిగిందని, కావున విక్రయ దారులపై చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి అడ్రస్ చేయవలసిందిగా ఎమ్మెల్యే ద్వార కోరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మన్నన్, డాక్టర్ హుస్సేన్, రాజు పాల్గొన్నారు.

## మానవ హక్కులనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించబడినవి.

### ఆచార్య నాగేశ్వరరావు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 10 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థిని,విద్యార్థులకు మానవ హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి.రవీందర్ అధ్యక్షత వహించగా,ముఖ్యఅతిథిగా విచ్చేసిన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ,గచ్చిబౌలి రాజనీతిశాస్త్ర విభాగపు అధిపతియైన ఆచార్య నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక,సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి డిసెంబరు 10వ తేదీన ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము నిర్వహిస్తుంది.ఈ సంవత్సరం ' మానవహక్కులు మన దైనందిన అవసరాలు అనే నినాదంతో నిర్వహిస్తుంది అని అన్నారు.హక్కులనేవి రెండు విధాలుగా ఉంటాయి.జన్మతః లభించేది: జీవించే హక్కు.రాజ్యాంగ పరంగా లభించే హక్కులు.భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి.కానీ అనేక సందర్భాలలో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు.సాటి మనిషిని కనీసం మనిషిగా కూడా చూడటం లేదు.కొన్ని సందర్భాలలో సమాజం కూడా ఈ హక్కులను హరించి వేస్తుంది. పరువుహత్య,జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనల వంటివి మనం నిత్యం చూస్తూనే ఉన్నాము.కొంతమందిలో ఇంకా జాతి,భాష,ప్రాంత,లింగ, కుల.మత విభేదాల జాడ్యం వీడలేదు.వీటివలననే మానవ విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయి.ఈమధ్య కాలంలో బీద, ధనికులనే ఆర్థిక అసమానతల వలన క్రిందిస్థాయి వారిని కించపరచడం జరుగుతూవుంది.హక్కులు లేని జీవితం వ్యర్థము.మానవుడు స్వతంత్రంగా జీవించి తన మనుగడను సాగించడానికి ఈ హక్కులు ఉతమిస్తాయి.హక్కులు లేని మనిషి బనిసతో సమానమ అని అన్నారు.మానవహక్కుల ప్రధాన లక్ష్యాలు జాతి, వర్ణ, లింగ,కుల-మత, రాజకీయ మరియు యితర కారణాలతో వివక్షకు లోను కాకుండా జీవనం గడపాలి చిత్రహింసలు,క్రూరత్వం నుండి బయటపడటం.వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి దురాచారాలనుండి రక్షణ పొందడం.నిర్బంధం లేని జీవన విధానం కలిగి ఉండాలి.స్వేచ్ఛగా స్వదేశం,విదేశాలలో పర్యటించే హక్కు ఉండాలి.బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి.సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు ఉండాలి.విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండాలి.భావ ప్రకటన స్వాతంత్ర్యపు హక్కు ఉండాలి.ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు ఉండాలి.1993లో మానవహక్కుల అభివృద్ధి, పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ఒక హై కమీషన్ ను నియమించింది.భారత ప్రభుత్వంకూడా అక్టోబరు 12వ తేదీన హక్కుల పరిరక్షణకై మానవహక్కుల కమీషన్ ను ఏర్పాటు చేసింది.ఈ కమీషన్ చట్ట బద్ధమైన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ.ఈ కమీషన్ రాజ్యాంగ బద్ధంగా,చట్ట బద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణకై బాధ్యతను చేపడుతుంది. ఈ కమీషన్ లో ఒక ఛైర్మన్,నలుగురు సభ్యులు ఉంటారు.ఛైర్మన్ గా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి యై ఉండాలి.ఒక సభ్యునిగా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న లేదా పదవీ విరమణ చేసిన వారై ఉండాలి.మరొక సభ్యుడు ఏదైనా హైకోర్టులో న్యాయమూర్తిగాపనిచేస్తున్న లేదా పదవీవిరమణ చేసిన వారై ఉండాలి.మిగిలిన యిద్దరు సభ్యులు మానవ హక్కుల రంగంలో పరిజ్ఞానం ఉన్నవారై ఉండాలి.పై సభ్యులతో పాటు మరో నలుగురు పదవి రీత్యా సభ్యులుగా ఉంటారు.జాతీయ మానవహక్కుల కమీషన్ ఛైర్మన్ మరియు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు.వీరి నియామకంలో ప్రధానమంత్రి అధ్యక్షతన రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్, లోక్ సభ స్పీకర్,రాజ్యసభ,లోక్ సభలలోని ప్రతిపక్ష నాయకులు,కేంద్ర హోంశాఖ మంత్రితో కూడిన కమిటీ సలహా యిస్తుంది.వీరి పదవీకాలం 5 సంవత్సరాలు లేదా 70 సంవత్సరములు వయసు వచ్చే వరకు ఏది ముందయితే అది వర్తిస్తుంది. అవసరమైన సందర్భంలో వీరిని తొలగించే అధికారము రాష్ట్రపతికి ఉంటుంది.ఇదే విధంగా రాష్ట్రాలలో కూడా కమీషన్ ఏర్పడుతుంది. వీరిని రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. జాతీయ మానవహక్కుల కమీషన్ యొక్క నియమాలన్నీ వీరికి కూడా వర్తిస్తాయి.మానవహక్కుల కమీషన్ మానవహక్కులను పరిరక్షించడం.కారాగారంలో ఉన్న ఖైదీలకు కనీస సౌకర్యాలు కల్పించే విషయాలపై మార్గదర్శకాలు ఇవ్వడం.మానవహక్కుల రంగంలో పరిశోధనలు చేపట్టడం లాంటివి అని అన్నారు. మానవహక్కుల పరిరక్షణకు సంబంధిత కమీషన్ బాధ్యత వహిస్తుంది.ప్రతి ఒక్కరూ మానవహక్కులపై అవగాహన కలిగి ఉండాలి.మానవహక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కూడా చిత్తశుద్ధితో కృషి చేయాలి.పౌర సమాజం కూడా చురుకైన పాత్రను పోషించాలి అని తెలిపారు.మానవహక్కుల ఉద్యమంలో అనేక ప్రభుత్వేతర సంస్థలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయి.వీటిలో ఒకటి అమ్నెస్టీ ఇంటర్నేషనల్.రెండు హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రముఖమైనవి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య సోమరాజు ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి,అధ్యాపకులు మహమ్మద్ యూనస్,సయ్యద్ మక్సూద్,విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి,జనార్ధన్, పాలం శ్రీను,ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని సత్కరించిన తత్వమసి సేవా సమాజం కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10, (వార్తాప్రభ) :** తత్వమసి సేవా సమాజం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 6వ తేదీన సుచిత్ర చౌరస్తాలో నిర్వహించిన 18 పదుల మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతంలో పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కి క ృతజ్ఞతలు తెలిపి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మహా పడిపూజ కార్యక్రమం విజయవంతంలో నా సహాయ సహకారాలతో పాటు తత్వమసి సేవా సమాజ సభ్యుల సమన్వయం వల్లనే మహా పడిపూజ దిగ్విజయం అయ్యిందని, హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దయ ప్రజలపై సంపూర?ంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీక ృష? స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, క ృష?రెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, క ృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, జయరాం, రమేష్, వెంకటేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10, (వార్తాప్రభ) :** జీడిమెట్ల 132 డివిజన్ దండమూడి ఎంక్లేవ్, జీడిమెట్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో మురుగునీరు లీకేజీ సమస్యను బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, నువ్వు నేటి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచి కొత్త లైన్లను నిర్మించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కాలే నాగేష్, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, తోకల నాగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, విజయ్ హరీష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విభాగంలో డిస్ట్రిక్ట్ స్థాయికి అర్హత సాధించిన అశోక్ మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10, (వార్తాప్రభ) :** జీడిమెట్ల డివిజన్ 132 కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్‌లో తమ అదుతే ప్రతిభతో మొత్తం 6 బంగారు, 5 వెండి, 4 కాంస్య పతకాలు సాధించిన అశోక్ మెమోరియల్ ఛాణక్య హై స్కూల్ విద్యార్థులు బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. మాస్టర్ ఉదయ్ సార్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లలు విద్యతోపాటు ఆత్మరక్షణ వంటి కళలలో ప్రావీణ్యం పొందినప్పుడు చదువుతోపాటు శారీరకంగా, మానసికంగా స్థైర్యంగా ద ృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ మరియు బంగారు పతక విజేత అయిన మాస్టర్ ఏ. నాగరాజు శిక్షణలో ఉన్న విద్యార్థులు ఈ విజయాలు సాధించడం విశేషం.

## మావల సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలి

### -సర్పంచ్ ఎన్నికల ప్రచారం బోరంచు శ్రీకాంత్ రెడ్డి..

**అదిలాబాద్ డిసెంబర్ 10 (వార్తాప్రభ)** గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మావల పంచాయితీ పరిధిలో ప్రచారం చేపట్టారు.మావల లో అధికార పార్టీ బలపర్చిన మావల గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ధర్మపురి చంద్రశేఖర్ కు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

## విద్య ద్వారానే సమాజంలో గౌరవం.. సముచిత స్థానం..! ఎమ్మెల్యే అయితాబత్తుల

### ఘనంగా చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాల రజతోత్సవం

### లాభాపేక్షలేని నాణ్యమైన విద్యే లక్ష్యం: ఛైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వరరావు

### ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు



**అమలాపురం/ఉప్పలగుప్తం,డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉన్నత విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, అరుదైన గౌరవం లభిస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆడపిల్లలకు అసలైన సౌందర్యం విద్య ద్వారానే కలుగుతుందని, విద్యద్వారా లభించిన గౌరవం, హోదా ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలోని శ్రీ చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాల 25 వసంతాల రజతోత్సవ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. చిక్కం సత్తిరాజు జూనియర్ కాలేజ్ అండ్ అన్నదాన సత్రం, ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ చిక్కం ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ఆనందరావుతోపాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ సోంబాబు, జనసేన నాయకుడు చిక్కం భీముడు తదితర నాయకులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గొల్లవిల్లి లాంటి గ్రామీణ ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం చిక్కం, మోటూరి కుటుంబ సభ్యులతో పాటు ఎన్. కొత్తపల్లి కు చెందిన మునసబు రాజు, పొత్తూరు వెంకట పతి రాజు, నడింపల్లి సూర్య నారాయణ రాజు కుటంబాల దాతృత్వంలో విద్యాసంస్థను నెలకొల్పి నేటికీ పేద వర్గాల పిలల అభ్యున్నతి కోసం కృషిచేయడం అభినందనీయం అన్నారు. ఈ సంస్థ నానాటికీ అభివృద్ధి చెంది ఇప్పుడు డిగ్రీ కళాశాలకు కూడా వచ్చిందని, త్వరలోనే ఈ సంస్థ ద్వారా అగ్రి కల్చర్ కళాశాల ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంస్థకు సుమారు 30 ఎకరాల పైబడి వ్యవసాయ భూమి ఉన్నందున ఇక్కడ వ్యవసాయ కళాశాల తప్పకుండా లభిస్తుందన్నారు. అంతే కాకుండా తనను గవర్నింగ్ బాడీ సభ్యులుగా ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని, ఈ కళాశాల అభివృద్ధిలో తన వంతు కృషిని చేస్తానన్నారు. కళాశాలకు వెళ్లే రోడ్డు మార్గంకు నిధులు మంజూరు చేస్తున్నట్ల వెల్లడించారు. గత 25 ఏళ్లుగా వేలాది మంది పేద విద్యార్థులకు విద్యనందించిన ఏకైక సంస్థగా చిక్కం సత్తిరాజు జూనియర్ కాలేజీ నిలుస్తుందన్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వరరావు ఎంతో పేరుగడించి, ఎంతో బిజీగా ఉన్నాకూడా సొంత ఊరిలో వారి పూర్వికులు స్థాపించిన కళాశాల కోసం పరితపించడం అభినందనీయం అన్నారు. ఆయన సుమారు మూడు వేలకు పైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్లను దిగ్విజయంగా పూర్తిచేసిన వైద్యుడిగా పేరుందన్ని తెలిపారు. మెట్ల రమణబాబు మట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న ఇటువంటి విద్యాసంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇంకా ఇక్కడ అగ్రికల్చర్ కోర్సులు వచ్చేందుకు తమ వంతు కృషిచేస్తానన్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ చిక్కం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఈ విద్యా సంస్థను తమ పూర్వికులు స్థాపించారని తెలిపారు. అప్పటి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ సతీష్ చంద్రతోపాటు పలువురు అధికారులు కళాశాలకు ఎంతో సహకరించారన్నారు. నేటికీ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందిస్తున్న క్రమంలోనే నేటికీ కళాశాల ద్వారా దిగ్విజయంగా విద్యనందిస్తున్నామన్నారు. అనంతరం కళాశాలలో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలను, జ్ఞాపికలను ఎమ్మెల్యే ఆనందరావు తదితర నాయకుల చేతుల మీదుగా అందించారు.కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అధికారి వెంకట జయలక్ష్మి, జనసేన నాయకులు నాగ మానస, చిక్కాల సతీష్, కరస్పాండెంట్, సెక్రటరీ చిక్కం రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు తాళ్ల రవి, చిక్కం బాలసుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు నాగుల్లపల్లి రాజు,చిక్కం ఉమామహేశ్వరరావు, యాళ్ల సతీష్,చిక్కం వెంకటకృష్ణ,సలాది నాగరాజు,కోడి శివ, గనిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీది పేరాశ... రెడీ కావాల్సిందే !

రాజకీయాల్లో ఎన్నో జరుగుతాయి. అన్ని చోట్లా జరుగుతాయి. కానీ ఏపీ రాజకీయమే సెపరేట్ గా సాగుతుంది. ఇక్కడ అంతా ఒక ప్రత్యేకంగా చూడాలి. ఓటర్లు అలాగే విలక్షణమైన తీర్పులు ఇస్తూంటారు. రాజకీయ పార్టీలు నాయకులు అలాగే కొత్తగా ఆలోచిస్తూంటారు అందుకే దేశంలోనే ఏపీ ఒక స్పెషల్ అని చెప్పాలి. దేశమంతా ఇదిరాగాంధీని ఓడిస్తే ఏపీ జనాలు నెత్తిన పెట్టుకున్నారు. అదే దేశమంతా రాజీవ్ గాంధీని ఆయన కాంగ్రెస్ ని గెలిపిస్తే ఏపీలో టీడీపీని గెలిపించారు జనం. ఇక ఏపీలోని రాజకీయ పార్టీలు జాతీయంగా తీసుకునే వైఖరులు కూడా మరో ప్రత్యేకం. ఎక్కడా లేని విధంగా అధికార విపక్షాలు రెండూ కూడా ఎన్డీయే నిలబెట్టే రాష్ట్రపతి ఉప రాష్ట్రపతులకు ఓటేస్తూంటారు. ఇక అసలు విషయానికి వస్తే దేశంలో అన్ని చోట్లా పొత్తులు ఉంటాయి. అవన్నీ ఎన్నికల వరకే అన్నట్లుగా ఉంటాయి. ఒక్కసారి అధికారంలోకి రాగానే ఆ పొత్తులు చిత్తు అవుతూ ఉంటాయి. కానీ ఏపీలో మాత్రం పొత్తు సెపరేట్ ట్రాక్ లో నడుస్తోంది 2019 చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కూటమిలోని మూడు పార్టీలు ఇక పైన విడిపోకూడదని ఒట్టేసుకుని ముందుకు సాగుతున్నాయి. అంతే కాదు మరో పదిహేనేళ్ల పాటు ఏపీలో కూటమి అధికారంలో ఉండాలని కూడా గట్టిగా కోరుతున్నాయి. అలా టీడీపీ జనసేన బీజేపీ కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాయి. కూటమిలో విభేదాలు వస్తాయని పొత్తు చిత్తు అవుతుందని భావించిన వైసీపీకి అయితే ఈ పరిణామాలు అసలు మింగుడు పడడం లేదు అని అంటున్నారు. వైసీపీ ఇంకా 2014 నుంచి 2019 మధ్యనే తన రాజకీయ వ్యూహాలతో ఉండిపోయింది. ఆనాడు కూడా మూడు పార్టీలు కలసి అధికారంలోకి వచ్చాయి. కానీ ముందు జనసేన విడిపోయింది. ఆ తరువాత బీజేపీ నుంచి టీడీపీ వేరు పడింది. అలా 2019లో బంగారు పళ్ళెంలో అధికారాన్ని వైసీపీ చేతిలో పెట్టడానికి ఈ విభేదాలు కలసి వచ్చాయని అంటున్నారు. అలాంటి పరిస్థితి మళ్ళీ 2024 నుంచి 2029 మధ్యలో వస్తుందని వైసీపీ ఊహిస్తోంది. దాని కోసం చేయాల్సింది అంతా చేస్తోంది. కానీ ఎక్కడా వర్కౌట్ కావడం లేదు అని అంటున్నారు. సోషల్ మీడియాలో వైసీపీ అభిమానులు అయితే కూటమి పార్టీల మధ్య సఖ్యత లేదని గ్రౌండ్ లెవెల్ లో అంతా బాలేదని ప్రచారం అయితే చేస్తున్నారు. కానీ చంద్రబాబుజ్ పవన్ అలాగే బీజేపీ పెద్దలు అంతా ఒక్కటిగా ఉంటూ కూటమి ప్రభుత్వం పదిహేనేళ్ల పాటు ఏపీలో ఉండాల్సిన ఆవశ్యకతను అయితే తెలియచేస్తున్నారు. దాంతో మెజారిటీ నేతల మైండ్ సెట్ అయితే ఈ విధంగా మార్చగలుస్తున్నారు అని అంటున్నారు. మూడేళ్ళకు పైగా వ్యవధి ఉంది కాబట్టి కూటమిలో బీటలు చూడవచ్చు అన్న ఆశ అయితే వైసీపీలో ఎక్కడో ఉంది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత-సత్య భారతి ప్రిన్సిపల్.



**మచిలీపట్నం డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, అప్పుడే సమాజం పచ్చదనంతో పరిఢవిల్లుతుందని "సత్యభారతి ఇ.మీ. స్కూల్ ప్రిన్సిపాల్ ", బి . నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక సత్యభారతి ఇ.మీ. స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ఐటీసీ, వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేకరించిన 450 కేజీల ఓల్డ్ బుక్స్, పేపర్స్ తదితర వాటిని ఓల్డ్ బుక్స్ ఏజెన్సీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భముగాసత్యభారతి ఇ.మీ. స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగమైన చెట్లను కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వావ్ ప్రతినిధి రాజు మాట్లాడుతూ ఒక టన్ను పేపరు తయారీ కావాలంటే 17 చెట్లు అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ రీసైక్లింగ్‌కు సహకరిస్తే చెట్లను కాపాడుకోవచ్చన్నారు. అనంతరం వివిధ అంశాల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైపస్ వ్యాధితో మహిళ మృతి.

**మచిలీపట్నం డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను మండలం అడ్డపర్ర గ్రామానికి చెందిన గోడ మణి (55) అనే మహిళ స్క్రబ్ టైపస్ వ్యాధి కు చికిత్స పొందుతూ బుధవారం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. మృతురాలు ఈ వ్యాధి లక్షణాలతో 6 డిసెంబర్ ప్రభుత్వాసుపత్రి జాయిన్ అయి చికిత్స పొందుతుంది. మొదటిగా జ్వరంతో బాధపడుతూ ఉండటంతో తన స్వగ్రామంలో స్థానికంగా చికిత్స పొందింది. జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జాయిన్ అయింది. వైద్యులు స్క్రబ్ టైపస్ వ్యాధి లక్షణాలు ఉండటంతో మహిళకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు అయితే ఈ పరీక్షల స్క్రబ్ టైపస్ వ్యాధి పాజిటివ్ రావడంతో మహిళకు ప్రత్యేక చికిత్స అందించారు. ప్రభుత్వ వైద్యులు చికిత్స అందించిన ఫలితం లేకపోవటంతో మహిళ మృతి చెందింది. మహిళ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసి ఆసుపత్రిలో ఆందోళన చేపట్టారు. వైద్యులు సరిచేపడంతో ఆందోళన విరమించుకున్నారు.

## కొండపల్లి బొమ్మల కళాకారులను ఆదుకోవాలి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బొమ్మల కళాకారులను ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు పసుపులేటి హరిప్రసాద్ ను జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. కొండపల్లి బొమ్మల ప్రాముఖ్యతను, కళాకారుల నైపుణ్యాలను, కళాకారుల ఇబ్బందులు, కావాల్సిన కలప, అందించాల్సిన ప్రోత్సాహకాల గురించి వివరించారు. కళాకారుల అవార్డుల గురించి చర్చించి కొండపల్లి రావాలని ఆహ్వానించారు. త్వరలోనే కొండపల్లి హస్త కళాకారులతో ముఖాముఖి నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, కో – ఆప్షన్ సభ్యుడు యర్రంశెట్టి నాని, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో 14 న బాపు స్మారక పురస్కారాల ప్రదానోత్సవ సభ




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపు–రమణ–బాలు కళాపీఠం, మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 14 ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరు జిల్లాపరిషత్ మార్గం (కలెక్టరేట్ ఎదురురోడ్)లో గల భారతీయ విద్యాభవన్లోని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో బాపు స్మారక పురస్కారాల ప్రదానోత్సవ సభ జరుగనుంది. ఈ సభలో సుప్రసిద్ధ సినీ దర్శకులు వర ముళ్ళపూడి, చిత్రకారులు గిరిధర్ అరసవల్లి, కార్టూనిస్టు హరి వెంకటరమణ (హరి) సుప్రసిద్ధ సినీ దర్శకులు, చిత్రకారులు, కార్టూనిస్టు స్వర్గీయ బాపు స్మారక పురస్కారాలు అందుకోనున్నారు. బాపు–రమణ–బాలు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రమణ యశస్వి అధ్యక్షత వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిపుల్ గిన్నీస్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ హాజరవుతారు. రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ శాఖ వైస్ చైర్మన్ పెన్మత్స రామచంద్రరాజు, సుప్రసిద్ధ రచయిత, ఓయస్డీ టు జనసేన చీఫ్ విప్ డాక్టర్ యం.ప్రభాకర్ అతిథులుగా హాజరుకానున్నారు. మల్లెతీగ సాహిత్య మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ సభా సమన్వయం చేస్తారు. అందుబాటులో వున్న కార్టూనిస్టులు, చిత్రకారులు, బాపు అభిమానులు, సాహితీవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా డాక్టర్ రమణ యశస్వి, కలిమిశ్రీ బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో సాహితీ ప్రియులకు పిలుపునిచ్చారు.

# కోటి సంతకాల పత్రాలను జిల్లా కార్యాలయానికి పంపిన మాజీ మంత్రి వెలంపల్లి

- పశ్చిమ లో 65,000 మంది పైచిలుకు ప్రజలు కూటమి నిర్ణయాన్ని వ్యతిరేకించారు
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో సేకరించినటువంటి 65 వేల పైచిలుకు సంతకాల పత్రాలను బుధవారం మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యాలయానికి పంపించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులతో కలిసి సంతకాలు సేకరించినటువంటి పత్రాలను ఒక ఆటోలో పెట్టి పార్టీ జిల్లా కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల పడుతున్నటువంటి బాధలను ఈ సంతకాల రూపంలో సేకరించామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 65 వేల పైచిలుకు ప్రజలు కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పేదలకు వైద్య విద్యను అందించేందుకు జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీ లని నిర్మించడానికి తలపెడితే ఈ కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్యను దూరం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ వైద్య కళాశాలను అమ్మివేసి తద్వారా కోట్ల రూపాయలు దోచుకోవాలనేటువంటి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి మద్దతు లభించిందన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ఉపసంహరించేందుకు వైకాపా పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసన మండలి సభ్యులు ఎండి రుహుల్ల, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "మహిళలపై డిజిటల్ హింసను వ్యతిరేకించండి "

**డాక్టర్ షామాసుల్తానా, హోప్ విన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు.**







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో మహిళలపై పెరిగిపోతున్న డిజిటల్ హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని హోప్ విన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు, డిజిటల్ హింస వ్యతిరేక ర్యాలీ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ షామాసుల్తానా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక నాజ్ సెంటర్ నుండి హిందూ కళాశాల కూడలి వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరుశాఖ, ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలపై డిజిటల్ హింసకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె సమన్వయకర్తగా వ్యవహరించి మాట్లాడారు. భారతదేశం మహిళలను ఎంతో గౌరవించే దేశమని ప్రపంచ దేశాలలో ఎంతో పేరు ఉందని, అయితే నేడు డిజిటల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్స్, పోస్టింగ్స్ మహిళలను కించపరిచేగా అగౌరపరిచేవిగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ నేపథ్యంలో తమ సంస్థలు డిజిటల్ హింసకు వ్యతిరేకంగా పోస్టర్, వ్యాస రచన వంటి వివిధ పోటీలను నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 13వ తేదీన గుంటూరులోని జీఎంఎ హాల్లో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అంద అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి సేవకుమార్ మాట్లాడుతూ మనదేశంలో డిజిటల్ హింసబాగా పెరిగిపోయిందని ,ఆ ప్రభావం సమాజంపై పడుతోందన్నారు .కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి డిజిటల్ హింసపై ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి కఠినంగా అమలు చేయాలన్నారు .ప్రసూతి మరియు గైనికలాజికల్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల హింసల నియంత్రణ, నిరోధంకు పాలకులు దృష్టి సారించాలన్నారు. ర్యాలీ నాజ్ సెంటర్లో ప్రారంభమై ప్రభుత్వ మహిళా కళాశాల, ఏసీ కళాశాల మీదుగా హిందూ కళాశాల కూడలి వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు , వైద్యులు డిజిటల్ హింసను వ్యతిరేకించండి, స్త్రీలను గౌరవించండి, భారతీయ సంస్కృతిని కాపాడండి వంటి నినాదాలు చేశారు. కార్యక్రమములో ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ ,డాక్టర్ బి. బి .అప్పారావు గైనకాలజిస్టులుడాక్టర్ ఎస్. రాజకుమారి, డాక్టర్ అనిత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి ఎన్ ఎస్ హరిత ,మలినేని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, హోప్ విన్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో వార్డ్ సెక్రటరీలకు స్వచ్ఛ భారత్ -ప్లాస్టిక్ రహిత నగర లక్ష్యాలపై శిక్షణ





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వఛాంధ్ర కార్పొరేషన్ మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డ్ సెక్రటరీలకు ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వఛ్ సర్వేక్షణ అంశాలపై హోటల్ పార్క్ ఎన్ లో ఒక్కరోజు పూర్తిస్థాయి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా హరీష్ గారు మరియు శ్రీనివాస్ రావు గారు విచ్చేసి, నగర స్థాయి శానిటేషన్ విధానాలు, తడి%–%పొడి వ్యర్థాల వర్గీకరణ, ప్లాస్టిక్ తగ్గింపు చర్యలు, అలాగే వార్డ్ స్థాయిలో సేవల మెరుగుదలపై సమగ్ర మార్గదర్శకాలు అందించారు. శిక్షణను ఆకర్షణీయంగా మార్చేందుకు, పాల్గొన్న వార్డ్ సెక్రటరీలు స్కిట్స్, గ్రూప్ యాక్టివిటీస్, ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్స్ ద్వారా తమ అవగాహనను స ృజనాత్మక రీతిలో ప్రదర్శించారు. వీటి ద్వారా "ప్లాస్టిక్ రహిత విజయవాడ" కార్యక్రమంపై మరింత అవగాహన పెంపొందింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ శాఖ అధికారులు, స్థానిక స్థాయిలో శుభ్రత, వ్యర్థాల నిర్వహణలో వార్డ్ సెక్రటరీల కీలక భూమికను ప్రస్తావిస్తూ, వచ్చే స్వఛ్ సర్వేక్షణలో విజయవాడ నగరాన్ని ఉన్నత ర్యాంక్ వైపు తీసుకెళ్లేందుకు అందరూ క ృషి చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమాన్ని స్వఛాంధ్ర కార్పొరేషన్ ఎండి, ఆర్డిఎంఎ, సిడియమ్యే యూట్యూబ్ లైవ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పాల్గొన్న వార్డ్ సెక్రటరీలకు అవసరమైన సూచనలు అందించారు. స్వచ్ఛ ఆరోగ్యకరమైన మరియు ప్లాస్టిక్ రహిత విజయవాడ నిర్మాణంలో భాగంగా, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించనున్నట్లు ఏఐఐఎల్ఎస్ జి మరియు మునిసిపల్ శాఖ అధికారులు వెల్లడించారు.

# భవాని దీక్ష విరమణ ఏర్పాట్లు సర్వం సిద్ధం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవాని దీక్ష విరమణల ఏర్పాట్లు సర్వం సిద్ధం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా క ృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, కెనాల్ రోడ్ వినాయకుని గుడి, గిరి ప్రదక్షణ ప్రదేశం ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ డిసెంబర్ 11 నుండి 15 వరకు జరిగే భవాని దీక్ష విరమణల ఏర్పాట్లలో విజయవాడ నగరపాలక సంస్థ సర్వం సిద్ధమని తెలిపారు. భవాని భక్తుల సౌకర్యార్థం, 83 ప్రదేశాలలో వాటర్ పాయింట్లు, 28 ప్రదేశాలలో 485 మరుగుదొడ్లు, 8 ప్రదేశాలలో చెప్పుల స్టాండ్ మరియు సమానులు భద్రపరచు ప్రదేశము, పారిశుధ్య నిర్వహణకు 1680 పారిశుధ్య కార్మికులను, భవాని దుస్తులు తీసేందుకు కన్వేయర్ బెల్ట్, వాహనాలు, నిరంతరం పర్యవేక్షణకు 24x7 కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు న్యాయస్థానాలు అండగా ఉన్నాయి.

**కృష్ణా జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య.**




**మచిలీపట్నం డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయశాఖ మరియు ఎన్ఎస్ఎస్ (ఎన్ఎస్ఎస్ )యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు మరియు విద్యార్థులు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా న్యాయమూర్తి రామక ృష్ణయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రసాదించిన మానవ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయని అన్నారు .జిల్లా స్థాయిలో జిల్లా జడ్జి హోదా కలిగిన అధికారి మానవ హక్కుల కోర్టుకు న్యాయమూర్తిగాను ,రాష్ట్రస్థాయిలో హైకోర్టు జడ్జి హోదా కలిగిన న్యాయమూర్తి జాతీయ స్థాయిలో , సుప్రీంకోర్టు హోదా కలిగిన న్యాయమూర్తులు మానవ హక్కులకోర్టుకు చైర్మన్లు గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా పోలీస్ స్టేషన్లో గాని ఇతర ప్రాంతాల్లో గాని పౌరులు హక్కులకు భంగం కలిగినప్పుడు తగిన ఆధారాలతో మానవ హక్కుల కోర్టు ఆశ్రయించవచ్చని అన్నారు. ఏ విధమైన కోర్టు ఫీజులు లేకుండా తగిన పరిహారం పొందే అవకాశం ఉందని తెలియజేశారు .ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బాధ్యతలు తెలుసుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు తమ విద్యార్థి దశనుండే చట్టాలు పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు .తొలుత న్యాయమూర్తి లేడీ యాంప్తిల్ కళాశాల నుండి మానవ హక్కుల పరిరక్షణ తెలియజేస్తూ విద్యార్థినిలు అధ్యాపకులతో ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు. అధ్యాపకులు సుందర లక్ష్మి, విజయశ్రీ ,మ ృదుల ,రత్న ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటితీర్థం యనమదల లో పొలం పిలుస్తుంది

**చేజర్ల డిసెంబర్ 10 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని కోటితీర్థం యనమదల రైతు సేవా కేంద్రం నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి పి. హేమ బిందు మాట్లాడుతూ రైతులందరూ వరి నారుమడిలో జింకు లోపం ఉన్నట్లయితే చిలెట్ జింకు 12 శాతం స్ప్రేయర్ చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా వరిపంట వేసిన ప్రతి ఒక్క రైతులకు ఎకరాకి మూడు యూరియా బస్తాలు చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వీఏఏలు రూప హసన్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రైతాంగ సమస్యలు పట్టని కూటమి ప్రభుత్వం...

## సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రైతులు పండించిన పంటకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలతో పటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలనీ, భూమి లేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపచేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మరియు రైతు సంఘం రాష్ట్ర సమితుల పిలుపు మేరకు బుధవారం గాంధీనగర్, ధర్నా చౌక్ లో సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భముగా నగర కార్యదర్శి కామ్రేడ్ జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, కనీసం పండించిన పంటను నిల్వ చేసుకొనేందుకు గోనె సంచులను కూడా రైతాంగానికి అందించడంలో విఫలమవుతుంది. స్థానిక మార్కెట్ కమిటీ అధికారులు దళాలరులతో కుమ్మకై తేమ శాతం అధికంగా ఉంది, ధాన్యం రంగు మారింది అని కుంటి సాకులు చెప్తూ తాత్సారం చేస్తున్నారని మార్కెట్ యార్డులలో కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వకుండా రైతులే వారి పంటను ప్రయివేటు వ్యాపారులకు నష్టానికి



అమ్ముకునే విధంగా చేస్తున్నారని దుయ్యబట్టారు. మరోపక్క ప్రతికూల వాతవరణ పరిస్థితులు, మొంథా తుఫాను వలన రూ.5500 కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.1000 కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందని తేల్చడం అందుకు సంబందించిన ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంద పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారు. ప్రకృతి వైపరీత్యాలు వల్ల నేడు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయింది. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి , రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతాంగ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యచరణ ప్రకటించాలి. అదేవిధంగా ఇటీవల తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు,నక్క వీరభద్రరావు నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి,భాస్కరరావు, మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణ బాబు, తూనం వీరయ్య,సింగరాజు సాంబశివరావు, మహిళా సమాఖ్య నాయకులు తమ్మిన దుర్గ, దుర్గాసి రావణమ్మ వివిధ ప్రజాసంఘాల నాయకులు, డివిజన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్ఫాన్ పాషకు సత్కారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని కాచవరం ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇర్ఫాన్ పాషా కు ఉర్దూ అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితకాల సాఫల్య అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా బుధవారం నాడు ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూలమాల శాలువా, పుష్ప గుచ్చం తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి తో ఎన్నో సమాజ హిత కార్యక్రమాలు చేస్తూ, పిల్లలను సరైన మార్గంలో నడిపించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు రావటంతో నూతన ఉత్సాహం ఏర్పడిందని, తన తనను అభిమానించి సత్కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శకుంతల దేవి, ఎంఈఓ పుష్పలత, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## త్వరలో మరో నాలుగు ఆర్వోబీలు.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు తోడు మరో నాలుగు ఆర్వోబీ/ఆర్యూబీలు త్వరలో రాబోతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. అటపాక - వరాహపట్నం (ఎల్ సిలి 83), వదర్లపాడు - వరాహపట్నం (ఎల్ సి- 86), పల్లెవాడ- రామవరం (ఎల్ సి- 91) ఆర్వోబీలపై డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయన్న కేంద్ర మంత్రి కొక్కెరపాడు రైస్ మిల్లు (ఎల్ సి -) వద్ద నిర్మించే ఆర్వోబీకు ఇప్పటికే అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 11,686 కోట్లతో మొత్తం 316 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు అండర్ బ్రిడ్జిలు అనుమతులు మంజూరైనట్లు కేంద్రం తెలిపిందన్నారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏ రైల్వే గేటు వద్దా ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## కోటి సంతకాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం

### కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం చేద్దాం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం కొనసాగిస్తామని వైసీపీ నేతలు పేర్కొన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్ లో బుధవారం కోటి సంతకాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నేతలు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ విజయవంతంగా పూర్తయిందన్నారు. నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరించామన్నారు. పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కోటి సంతకాల పత్రాలను గవర్నర్ కు అందజేస్తామన్నారు. అనంతరం ప్రజల నుంచి సేకరించిన 61 వేల ప్రతులను ప్రత్యేక వాహనానికి జెండా ఊపి వైసీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్, వైసీపీ రాష్ట్ర నాయకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్నాల తిరుపతిరావు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, జి.కొండూరు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## "ఆరోగ్యమే మహాభాగ్యం"

**పెనుగంచిప్రోలు, డిశంబర్ 10( వార్త ప్రభ)** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ఆనందంగా జీవించాలి అనే ఉన్నత ఆశయంతో విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రతి పేదవారి చెంతకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బుధవారం పెనుగంచిప్రోలు మండలం, ముచ్చింతాల గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 570 మందికి వైద్య సేవలు అందించబడినవి.వారిలో కంటి వైద్య సేవలు పొందిన వారు 280.మంది.దృష్టిలోపములో ఉండి కళ్ళజోడులు అవసరమైన వారు 165.మంది వీరందరికీ త్వరలో జయప్రద ఫౌండేషన్ ద్వారా కళ్ళజోడు అందజేయబడునని జయప్రద ఫౌండేషన్ కో అర్డినేటర్ కట్టానరసింహారావుతెలియజేశారు.శుక్లములు, పొరలు ఉండి ఆపరేషన్లు అవసరమైన వారు 68.మంది వీరందరికీ త్వరలో శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు ఉచితంగా చేయించబడునని తెలియజేయుచున్నాము.జనరల్ వైద్య సేవలు పొందియున్నారు290 మంది.షుగర్,బీపీ, రక్త, హెచ్బి పరీక్షలు జరిపి అవసరమైన వారందరూ ఉచితంగా మందులు అందజేయబడినవి.ఈనాటి కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా



వెంకట నరసింహారావు, చింతల సీతారామయ్య, నలజాల రాజు, వేగినీటి గోపాలకృష్ణమూర్తి, సీపీఐ నాయకులు పొన్నం నరసింహారావు,జిల్లేపల్లి సుధీర్ బాబు, గుజ్జర్లపూడి వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి కనకపుడి బాబురావు , జడ గంగరాజు, గ్రామ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివోఏలు, ఫౌండేషన్ వాలంటీర్లు, పాల్గొన్నారు..

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కేశినేని ఫౌండేషన్ అండగా వుంటుంది.

**● ఎస్.హెచ్.జి మహిళలు స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయాలి ● కేశినేని ఫౌండేషన్ ద్వారా పొందిన శిక్షణతో జీవనోపాధి మెరుగుపర్చుకోవాలి ● కేశినేని ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆకాంక్ష ● ఐన్.ఐ.ఆర్.డి లో ఎస్.హెచ్ .జి మహిళలను కలిసిన జానకి లక్ష్మీ**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళల ఆర్థిక స్వతంత్రతే కుటుంబం, సమాజం ,రాష్ట్ర అభివృద్ధికి పునాది. ఎస్.హెచ్.జి మహిళలు స్వయం సమృద్ధి వైపు ధైర్యంగా అడుగులు వేయాలి. ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను వినియోగించుకుని జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని కేశినేని ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆకాంక్షించారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో శిక్షణ తీసుకుంటున్న ఎన్టీఆర్ జిల్లా ఎస్.హెచ్.జి కి చెందిన 61 మంది మహిళలను కేశినేని జానకి లక్ష్మీ బుధవారం కలిశారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో గత మూడు రోజులుగా ఎస్.హెచ్.జి మహిళులు పొందుతున్న శిక్షణ వివరాలను జానకీ లక్ష్మీ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే హెూమ్ బెస్డ్ ప్రొడక్ట్స్ , హ్యాండ్ మేడ్ పేపర్ ప్రోడక్ట్స్ తయారీ పై తాము పొందుతున్న శిక్షణ లో భాగంగా తయారు చేసిన పోటో ఫ్రేమ్స్, ఎల్.పోల్డర్స్, ఫైల్స్, ఫినాయల్స్, ఫ్లోర్ క్లీనర్ , టాయిలెట్ క్లీనర్ చూపించారు. అలాగే ఎస్.హెచ్.జి మహిళలు కేశినేని జానకి లక్ష్మీతో మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ చొరవ, కేశినేని ఫౌండేషన్ సహకారంతోనే ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవకాశం వచ్చిందన్నారు. తమ జీవనోపాధి మెరుగుపర్చుకునేందుకు శిక్షణ ఇప్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కు వారంతా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జానకి లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు తల్చుకుంటే ఏమైనా సాధించగలరని, ముఖ్యంగా పొదుపు చేయటం తెలిసిన ఎస్.హెచ్.జి మహిళలు మరింత శక్తివంతులన్నారు. పొదుపు చేయటంలో విజయం సాధించిన మహిళలు, స్వయం ఉపాధి రంగంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్.హెచ్.జి అంటే కేవలం సేవింగ్స్ మాత్రమే కాదు...స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయటమన్నారు. కేశినేని ఫౌండేషన్ ఎప్పటికప్పుడు మహిళల నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ నిలబెట్టే సంస్థగా కొనసాగటంతోపాటు, ఎల్లప్పుడూ అండగా, తోడుగా ఉంటుందన్నారు. ఎన్.ఐ.ఆర్.డి శిక్షణ పొందిన మహిళలకు మండలాలకు వచ్చి కలుస్తానని...ఇక్కడ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను గ్రామాల్లోని ఇతర మహిళలకు నేర్పించి అందరూ కలిసి ఒక ప్రొడక్ట్ యూనిట్ నెలకొల్పాలన్నారు. యూనిట్ లో తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన కుటుంబానికి ఒక పారిశ్రామిక వుండాలన్న నినాదం స్పూర్తితో ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకే తన సొంత నిధులతో ఎంపీ కేశినేని శివనాథ్ గ్రామాల పరిపూర్ణ వికాసం కోసం, మహిళల సాధికారత, స్వాలంబన సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి ..ఆ దిశగా ఎన్.ఐ.ఆర్.డి, ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహకారంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, ప్రోఫెసర్స్ డాక్టర్ కతిరేషన్, ఎన్టీఆర్ జిల్లా రూరల్ ఎన్.ఐ.ఆర్.డి కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా రూరల్ మహిళ సమైక్య అధ్యక్షురాలు కందుల కల్పన, జగ్గయ్యపేట రూరల్ మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు రజనీ లతో తదితరులు పాల్గొన్నారు.

## పురాణ కాలం నుండే మనో హక్కులు పరిరక్షణ ఉంది

### బి బి ఏ అధ్యక్షులు ఏ.కే. భాష.

**విజయవాడ లీగల్, డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెజవాడ మానవ హక్కుల కమిటీ చైర్మన్ అయిన వి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎ కె బాష మాట్లాడుతూ మానవ హక్కులు అన్నవి 1948 నుండి కాదు మన పురాణ కాలం నుంచి కూడా మనోహక్కులు పరిరక్షణ ఉన్నదన్నారు. మనిషి తాను జీవిస్తూ అదేవిధంగా ఇతరులు కూడా జీవించే విధంగా బతకటమే మానవ హక్కులు కాపాడటం అన్నారు. ముఖ్యంగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక సూత్రాలే మానవ హక్కులు. భారత దేశంలో మానవ హక్కులు ఎక్కువగా గ్రామాలు, పల్లెలు లో నివసించే ప్రజలకు వీటి ఆవశ్యకత ఎక్కువగా ఉన్నదని వారి హక్కులను కాపాడటమే మానవ హక్కుల పరిరక్షణ అన్నారు. ఈ సభలోని వక్తలు అందరూ మానవ హక్కులు యొక్క ఆవశ్యకతను తెలియచేశారు. బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు అయిన మట్ట జైకర్ మాట్లాడుతూ భారతదేశంలోని తొలి మానవ హక్కుల కమిటీని కలిగిన బార్ అసోసియేషన్ విజయవాడ న్యాయవాదుల సంఘందేనని, విజయవాడ న్యాయవాదుల సంఘం మానవ హక్కుల పరిరక్షణలో అందరికన్నా ముందు ఉన్నదన్నారు. గతంలో స్వర్గీయ కర్నాటి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మానవ హక్కులను కాపాడటంలో ప్రముఖ పాత్ర బెజవాడ బార్ అసోసియేషన్ ఎంతో కృషి చేసిందన్నారు. అదేవిధంగా బెజవాడ




బార్ అసోసియేషన్ సభ్యులు మరియు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కమిటీ అధ్యక్షులు అయిన ఏఎస్ఎస్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం భారతదేశపు అడవి వనరులను కార్పోరేట్ కంపెనీలకు దారాదత్తం చేయడం కోసం మానవ హక్కుల ఉల్లంఘనకు తోడ్పడుతుందని ఉద్ఘటించినారు. ఈ సందర్భంగా సీనియర్ సభ్యులు మరియు పౌరహక్కుల నాయకులైన ఎస్ఎస్ బోస్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాలంలో తను నక్సలైట్ ప్రభుత్వం మధ్య వారధిగా పనిచేసి వారిద్దరి మధ్య సఖ్యతకు వారధిగా ఉన్నానని కానీ ఇప్పటి ప్రభుత్వం నక్సలైట్లను అకారణంగా ఎన్కౌంటర్ చేసి మానవ హక్కులను చేతిలోకి తీసుకొని, చట్టవుల్లంఘన చేస్తుందని ప్రస్తుత ప్రభుత్వానికి ఆ అధికారం లేదే అని నక్సలైట్లు లొంగిపోవుటకు మరియు భారతదేశంలో నక్సలిజం నిర్మూలనకు సహృదయ భావంతో ముందుకు రావాలని చెప్పినారు. ఈ సందర్భంగా పిచ్చుక శ్రీనివాసరావు, సతీష్, మానవ హక్కుల కమిటీ సెక్రటరీ వై సీతారాం ఇతర సభ్యులు మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు అందరూ మానవ హక్కుల ఆవశ్యకతను తెలియజేసినారు.

## కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



**చేజర్ల డిసెంబర్ 10 (వార్తాప్రభ)** చేజర్ల మండల కేంద్రము నందు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కెనరా బ్యాంకు యొక్క లీడ్ బ్యాంకు నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ వి.రవిశంకర్ విద్యార్థులతో సమావేశం అవడం జరిగినది.ఈ సందరేగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు ఫోన్ వాడకం ద్వారా డబ్బులను ఏ విధంగా పోగొట్టుకుంటున్నారో అనే విషయాలు పై విద్యార్థులకు అవగాహన కలిగా ఉండాలి అన్నారు.అదే విధంగా బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ సేవింగ్స్ మరియు మనీ మేనేజ్మెంట్ ఎడ్యుకేషనల్ లోన్స్ మొదలగు వాటి వివరాలు చక్కగా విద్యార్థుల కు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి మాతృమూర్తిని మర్యాద పూర్వకంగా కలసిన కిరణ్ కుమార్ రెడ్డి,



**రెడ్డిగూడెం డిసెంబర్ 10,(వార్తాప్రభ ప్రతినిధి):** తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి స్వరాజ్యం ని వారి స్వగృహంలో రెడ్డిగూడెం టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినారు.ఆమె దీర్ఘాయుష్షు తో ఆరోగ్యంగా ఉండాలనిఅభిలషించినారు.

## సిపిఆర్ పై కెయూ లో శిక్షణ

### - ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.



**మచిలీపట్నం డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యవసర సమయం లో ప్రథమ చికిత్స చేసే విధంగా విద్యార్థులు సిద్ధం కావాలని ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అభిలషించారు. బుధవారం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సత్యసాయి సేవా సమితి సౌజన్యం తో హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం పై శిక్షణా కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భముగా నిర్వహించిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం పై శిక్షణా కార్యక్రమాలు అవసరమన్నారు. కార్యక్రమం లో మచిలీపట్నం యూనిట్ ఐఎంఎ అధ్యక్షులు డా కె. శివప్రసాద్, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు ఆంజనేయకుమార్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ ప్రెసిడెంట్, డాక్టర్ పూర్ణచంద్ర రావు సెక్రెటరీ , డాక్టర్లు ఫణి కుమార్ వైస్ ప్రెసిడెంట్ ,కేశవ కృష్ణ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు జనరల్ ఫిజీషియన్ , ఆదిత్య మూర్తి జనరల్ ఫిజీషియన్ వీరేంద్రనాథ్ జనరల్ ఫిజీషియన్ పవన్ గ్యాస్ట్రోఎంట్రాలజీ కిరణ్ డెంటల్ సర్జన్ రామకృష్ణ డెంటల్ సర్జన్ నిఖిల ఈ ఎన్ టి సర్జన్ శ్రీదుర్గ గైనకాలజిస్ట్ వాణి కుసుమ గైనకాలజిస్ట్ తేజ నవీన్ ఫిజీషియన్ ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ప్రోగ్రామ్ అధికారులు డా. రవి, డా. శేషారెడ్డి, డా. సల్మా, సహాయ ఆచార్యులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**పెనుగంచిప్రోలు, డిశంబర్ 10( వార్త ప్రభ )** జాతీయ సేవా పథకంలో భాగంగా బొజ్జ దంత వైద్యశాల వారి సౌజన్యంతో వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం బుధవారం శివాపురం గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు బొజ్జ దంత వైద్యశాల, జగ్గయ్యపేట వారి సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా గ్రామస్తులు వారి యొక్క దంత సమస్యలను డాక్టర్ బొజ్జ రాజేష్ పరీక్షించి తగు మందులను ఉచితముగా ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ బొజ్జ రాజేష్ ని దుశ్శలువాతో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు మరియు సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి. రవీంద్రారెడ్డి , డాక్టర్ అబ్దుల్ సలాం , డాక్టర్ పి సుధా జాకబ్ మరియు డాక్టర్ వి సీతారామ్ బాబు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి- శాసన సభ్యులు యార్లగడ్డ



హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 10(వార్తాప్రభ)గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విరివిగా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో రూ. 86.6 లక్షల ఖర్చుతో నిర్మించిన సచివాలయం, అంగన్వాడి భవనం, సిసి రోడ్లను, రూ.2.05 కోట్లతో చేపట్టిన విద్యుత్ లైన్ ల మార్పిడి, సీసీ డ్రైన్ల నిర్మాణము తదితర పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.2.92కోట్ల ఖర్చుతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెంకట్రావు బుధవారం రాత్రి శంకుస్థాపనలు, ప్రారంబొత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి తొలివిడత లో రూ. 2,122 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటు సిసి డ్రైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొమ్ములూరు గ్రామ సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొల్లి వెంకట సత్యనారాయణ (నాని), జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టిడిపి నాయకులు ముల్పూరి సాయి కళ్యాణి, చిరుమామిళ్ల సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, చింతల వెంకట శివ అప్పారావు, వేగిరెడ్డి పాపారావు, వేగే కృష్ణారావు, కొల్లి చందు, చిన్నాల చిన్న, గండేపూడి నితీష్, కొమ్మారెడ్డి రాజేష్, ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, బోడపాటి రవి, బేతాళ ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**నూజివీడు: డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు ఎంవీఐ కార్యాలయంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని సాయి ప్రణీత పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం గురించి కార్యాలయ సిబ్బంది అవగాహన కల్పించారు. ముఖ్యంగా రోడ్డు భద్రత యొక్క నియమాలు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం, రోడ్డు సిగ్నల్స్, డ్రైవింగ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. టీవీ ప్రోగ్రాం ద్వారా రోడ్డు సిగ్నల్స్, ఒక ఛాయాచిత్రం ద్వారా విద్యార్థులకు చూపించి, అవగాహన కల్పించారు. రోడ్డు సేఫ్టీ ఎవర్నెస్ ప్రోగ్రాం లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులుగా తమ వంతుగా రోడ్డు యొక్క భద్రత నియమాలు గురించి తెలుసుకోవడంతో పాటు వారు స్వచ్ఛందంగా పూల మొక్కలను తీసుకొచ్చి కార్యాలయం ఆవరణలో నాటడం జరిగింది. ఇలా ప్రతి ఒక్కరూ పర్యావరణ ఆవరణ గురించి అవగాహన కల్పించుకోవడంతో పాటు చిన్న వయసు నుంచే వీరు రోడ్డు భద్రత యొక్క విషయాలను పూర్తిగా తెలుసుకోవడం వలన బాధ్యతాయుతంగా ఉండగలరని కార్యాలయం సిబ్బంది వారికి అవగాహన కల్పించారు. సాయి ప్రణీత స్కూల్ నుండి వచ్చిన పిల్లలందరూ ఎంతో నేర్పుగా చాకచక్యంగా వారు తమకున్న టాలెంట్ ని ఉపయోగించి పేపర్ క్రాఫ్ట్ వర్క్ చేసి కార్యాలయ ఆవరణంలో మొత్తం హెల్ప్ డెస్క్ కౌంటర్ నెంబర్స్ డిజిగ్నేషన్స్ ఫ్లవర్ బొకేస్ అన్ని రకాల సైన్ బోర్డులు ఎంతో నీటుగా తయారుచేసి కార్యాలయాన్ని అలంకరించారు. వారి తమ ప్రజ్ఞ పాటవాలను ఎంతో శ్రద్ధగా చేసి చూపించారు. రోడ్డు భద్రతా కార్యక్రమం అంటే ఇది ప్రతి ఒక్కరి బాధ్యత ఇది మన వంతు బాధ్యతగా నియమాలు పాటించాలని డ్రైవింగ్ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని రోడ్డు మనకు కొన్ని సిగ్నల్స్ విషయంలో మనం ఎలా నడుచుకోవాలో పూర్తి అవగాహన ఉండాలని, ఇది మన బాధ్యతగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరికీ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# వసతి గృహాల మరమ్మత్తులకు 8.45 కోట్లు...

### జిల్లా కలెక్టర్ బాలాజీ, డిడి షాహిద్ బాబు పర్యవేక్షణలో వసతి గృహాలు...



**మచిలీపట్నం డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థిని, విద్యార్థులు కులమతాలకు అతీతంగా తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి పలువురికి సహాయపడడానికి ప్రభుత్వం సమీకృత వసతి గృహాలను ఏర్పాటు చేసింది. ఈ వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకోవడానికి చక్కని అవకాశాలను కల్పిస్తోంది. మూడో తరగతి నుంచి పై చదువులు చదువుకోవడానికి అన్ని సదుపాయాలను కలిగిస్తోంది. ఇందుకోసం వందల కోట్ల రూపాయలు వ్యయం చేస్తోంది.ఆర్థికంగా వెనుకబడిన వారికి సంక్షేమ వసతి గృహాలలో చదువుకోవడానికి అవకాశాలు కల్పిస్తోంది. కృష్ణాజిల్లాలో 81 సంక్షేమ వసతి గృహాలు ఉండగా, ఆ వసతి గృహాలలో 4820 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు (ఎస్సీ) 37 ఉన్నాయి. ఆ వసతి గృహాలలో 2569 మంది చదువుకుంటున్నారు. బీసీ వసతి గృహాలు 43 ఉన్నాయి. అందులో 2011 మంది చదువుకుంటున్నారు. ఎస్టీ హాస్టల్ ఒకటి ఉండగా అందులో 240 మంది చదువుకుంటున్నారు.

**విద్యార్థిని, విద్యార్థుల చదువులు** ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటలకు వారి దినచర్య మొదలవుతుంది. కాలకృత్యాల అనంతరం చదువుకుంటూ ఉండగానే 6.30 గంటలకు పాలు ఇస్తారు. 8 గంటలకు మెనూ ప్రకారం టిఫిన్ తో పాటు కోడిగుడ్డు, వేరుశెనగ చిక్కి పెడతారు. శనివారం మాత్రం కోడిగుడ్డు పెట్టరు. ఆదివారం, మంగళవారం చికెన్ తో భోజనం పెడతారు. స్కూల్లో మధ్యాహ్నం భోజనం చేయడానికి బాక్స్ తీసుకెళ్తారు. సాయంత్రం స్కూల్ నుంచి రాగానే స్నాక్స్ గా బఠానీలు, వేరుశనగలు, బొబ్బర్లు, రాగి లడ్డు, మరమరాలు, స్వీటు ఏదేని పెడతారు. రాత్రి 7 గంటలకు భోజనంతో పాటు అరటిపండు ఇస్తారు.

**పరిశుభ్రత** :మచిలీపట్నం నగరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు/ఎస్సీ 6 ఉన్నాయి. బీసీ సంక్షేమ వసతి గృహాలు 2 ఉన్నాయి.301 సాంఘిక సంక్షేమ వసతి గృహం ప్రత్యేకంగా బాలికలకు ఉంది. ఇందులో 1505 మంది విద్యార్థినీలు చదువుకుంటున్నారు. ఇంటర్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు చదువుకుంటున్న విద్యార్థినిలు ఉన్నారు. ప్రతిరోజు బాత్రూములు, టాయిలెట్స్ ను శుభ్రం చేస్తూ ఉండటంతో వంక పెట్టలేని విధంగా ఉన్నాయి. విద్యార్థినీ విద్యార్థులు చదువులో వెనకబడి ఉండకుండా ట్యూషన్ చెప్పిస్తున్నారు. నెలలో ఒకసారి డాక్టర్ వసతి గృహాలకు వచ్చి విద్యార్థిని విద్యార్థులను ఆరోగ్యపరీక్షలు చేస్తారు.

**విద్యార్థినీ విద్యార్థులకు దుప్పట్లు** వసతి గృహాలలో ఉండి చదువుకుంటున్న ప్రతి విద్యార్థి విద్యార్థినికి ఒక దుప్పటి, కార్పెట్టు ఇస్తున్నారు. రెండు నెలల క్రితం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్పెట్ ఇంతవరకు పంపిణీ జరగలేదు. బహుశా కొత్త సంవత్సరంలో ఇస్తారని చెబుతున్నారు. పాఠశాలల్లో ఇప్పటికే దుస్తులు పంపిణీ చేశారు.

**పలు వసతి గృహాలు మరమ్మత్తులు లేక పాడైపోతున్నాయి** :వసతి గృహాలు మరమ్మత్తులకు నోచుకోకపోవడానికి సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కలెక్టర్ స్పందించి 8.45 కోట్లు మరమ్మత్తుల కోసం కేటాయింప చేశారు. టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లను నియమించారు. ఇప్పుడు వసతి గృహాల మరమ్మత్తులు పనులు జరుగుతున్నాయి. గోడలు పెచ్చులుడటం, బాత్రూములు, వంటశాల మరమ్మత్తులతో పాటు గదుల గోడలకు ప్యాచ్ వర్క్ తో పాటు రంగులు వేయించడం, తలుపులు బిగించడం వంటి పనులు జరుగుతున్నాయి.

**విద్యార్థినీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ** :జిల్లా కలెక్టర్ బాలాజీ, డిడి షాహిద్ బాబు నిరంతర పర్యవేక్షణలో వసతి గృహాలు ఉండగా, ఇప్పుడు వారు విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నగరపాలక సంస్థ సరఫరా చేసే మంచినీరు స్వచ్ఛతగా ఉందో లేదో తెలుసుకోవడానికి పరికరాలను ప్రతి వసతిగృహానికి పంపిణీ చేయించారు జిల్లా కలెక్టర్. వసతి గృహాల్లో చదువుకుంటున్న వారు ఉత్తమ ఫలితాలు సాధించడానికి జిల్లా కలెక్టర్ బాలాజీ ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.



# పిత్తాశయంలో రాళ్లు ఏర్పడతాయి ..జాగ్రత్త

**- డాక్టర్ సాయి కిరణ్మయి**




**విజయవాడ, డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"పిత్తాశయంలో రాళ్ళు ఏర్పడినప్పుడు సాధారణంగా లక్షణాలు కనిపించవు. కానీ ఈ రాళ్ళు కొంతమందిలో తీవ్రమైన కడుపునొప్పి, ఇన్ఫెక్షన్, పచ్చకామెర్లు, పాని క్రియాటైటిస్ వంటి ఇబ్బందికర పరిస్థితులకు దారితీస్తాయి. అందుకని ప్రతి ఒక్కరికీ దీనిపై అవగాహన అవసరం" అని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా?బి. సాయి కిరణ్మయి పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లా డా?సమరం అధ్యక్షతన బుధవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని "పిత్తాశయంలో రాళ్ళు" అంశంపై సవివరంగా ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ పిత్తాశయాన్నే గాల్లడర్ అంటారన్నారు. గాల్బాడర్ లో రాళ్లు ఏర్పడటానికి పిత్తరసంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉండటం, పిత్తాశయం పూర్తిగా ఖాళీకాకపోవడం, స్థూలకాయం ఉండటం, అధికంగా కొవ్వు పదార్థాలు తీసుకోవడం, డయాబెటిస్, ఆకస్మికంగా బరువు తగ్గడం ప్రధాన కారణాలన్నారు. 40సంవత్సరాలు పైబడిన వారిలోనూ, ముఖ్యంగా స్త్రీలల్లో గాల్ బ్లాడర్ స్టోన్స్ ఏర్పడటం ఎక్కువ అన్నారు. గర్భిణీ సమయంలో కొందరిలో గాల్ స్టోన్స్ ఏర్పడతాయన్నారు. గాల్ల బ్లాడర్లో రాళ్ళు ఏర్పడినప్పుడు కుడివైపు కడుపు పై భాగంలో తీవ్రమైన నొప్పి, కుడిభుజం, వెన్నువైపు నొప్పి వ్యాపించడం, వాంతులు, వికారం, జ్వరం, కళ్ళు, చర్మం పసుపు రంగులోకి మారడం, అజీర్ణం, ఉబ్బరం ప్రధానంగా కనబడే లక్షణాలన్నారు. నూనెలో అధికంగా వేపిన ఆహార పదార్థాలు, ఫాస్టుడ్, జంక్ఫుడ్, బేకరీ ఐటమ్స్, వెన్న, నెయ్యి, అధిక చక్కెర పదార్థాలు, మటన్, బీఫ్ తినడంతో గాల్ బ్లాడర్ స్టోన్స్ కలుగుతాయన్నారు. అల్ట్రాసౌండ్ స్కాన్, సిటి స్కాన్, లివర్ ఫంక్షన్ టెస్టులు, ఎండోస్కోపి ద్వారా గాల్ బ్లాడర్ స్టోన్స్ ని గుర్తించవచ్చన్నారు. గాల్లడర్లో రాళ్ళు ఉన్నప్పటికీ లక్షణాలు లేనప్పుడు ఎటువంటి చికిత్స అవసరం లేదన్నారు. నొప్పి లేదా ఇన్ఫెక్షన్ ఉన్నట్లయితే తాత్కాలికంగా మందులతో ఉపశమనం పొందవచ్చన్నారు. ఆపరేషన్ ద్వారా గాల్ బ్లాడర్ని తొలగించడమే ఈ సమస్యకు శాశ్వత చికిత్స అన్నారు. ఈ అపరేషను ఎంతో సురక్షితమైదనదని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, బొప్పాయి, ఆపిల్, నారింజ వంటి పండ్లు, బ్రౌన్ రైస్, రాగి, జొన్న వంటి సంపూర్ణ ధాన్యాలు, ఉడికించిన ఆహారం, తక్కువ కొవ్వు ఉన్న పాలు, తగినంత నీరు తీసుకుంటే గాల్బ్లాడర్లో రాళ్ళు ఏర్పడే అవకాశం చాలా తక్కువ అన్నారు. గాల్ బ్లాడర్లో రాళ్ళు ఎందుకు ఏర్పడతాయో. నివారణ చర్యలు ఏమిటో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే సమస్యను తేలికగా అధిగమించవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న పలువురి ప్రశ్నలకు ఆమెసందేహ నివృత్తి చేసారు.

# నిమ్రా ఫార్మసీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి)**: స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పిల్లలకు సమానత్వం, న్యాయవ్యవస్థ, స్వేచ్ఛ, మానవ హక్కుల ఉల్లంఘన లాంటి అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ప్రసంగం లాంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోయా సుధా, జిల్లా వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మానవ హక్కుల ఉల్లంఘన అధ్యక్షగా జరుగుతుందని, విద్యార్థి దశలోని మానవ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి

- మోడల్ గెస్ట్ హౌజ్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్
- 24 గంటలూ అందుబాటులో సమన్వయ శాఖల అధికారులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ





**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 11వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ వరకు జరగనున్న భవానీ దీక్షల విరమణ కార్యక్రమానికి సంబంధించి భక్తుల భద్రతతో పాటు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు.బుధవారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ.. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్, పోలీస్, వీఎంసీ తదితర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఘాట్ల వద్ద జల్లు స్నానాలు, కేశ ఖండన శాల, హెూల్డింగ్ ఏరియాలు, గిరి ప్రదక్షిణ, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్న ప్రసాదం తదితరాలకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ దాదాపు ఆరు లక్షల మంది భవానీ భక్తులు వచ్చేందుకు అవకాశముందని, ఈ నేపథ్యంలో భక్తుల భద్రతతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, వివిధ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు జరగనున్నట్లు వివరించారు. మోడల్ గెస్ట్ హౌజ్ వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు మూడు షిఫ్ట్‌ల్లో వివిధ శాఖల అధికారులు ఇక్కడ విధులు నిర్వర్తిస్తారన్నారు. ఇరుముడి పాయింట్లు, హెూమ గుండం, వినాయక టెంపుల్, హెూల్డింగ్ ఏరియాలు, టోల్ గేట్, ఘాట్లు తదితర ప్రాంతాల్లోనూ సమన్వయ శాఖల బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ కోరారు.

# వైసీపీ నాయకుల కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**నూజివీడు:డిసెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం చేపట్టే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఏలూరు ఇన్చార్జి కారుమూరి సునీల్ కుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కలసి నూజివీడు ఎస్టేట్ నుంచి ర్యాలీగా బయలుదేరి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేక వెంకట ప్రతాప్ అప్పారావు, కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నియోజకవర్గం నుంచి 45 వేల సంతకాలు సేకరించామని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎంతగా వ్యతిరేకిస్తున్నారో ఈ సంతకాలే చెప్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో నూజివీడులో అసలు అభివృద్ధి జరగడం లేదని వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్న సమయంలో వంద పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా నిర్మించామన్నారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆస్పత్రిగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడుకి కేంద్ర విశ్వవిద్యాలయం త్వరలోనే వస్తుందని ఆయన అన్నారు. కోటి సంతకాల పత్రాలను ఇన్చార్జులు అందరూ కలిసి 15వ తేదీన విజయవాడకు తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి



**కోడూరు, డిసెంబర్10(వార్తా ప్రభ)** :ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోడూరు మండల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం కోడూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసిల్దార్ ఎన్ పద్మప్రియ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 1790/- కు ఇప్పటివరకు కోడూరు మండలంలో ఒక్క బస్తా ధాన్యం కూడా రైతులు వద్ద కొనుగోలు చేయ్యలేదని ఆరోపించారు. మోందా తుఫాను తాకిడికి భారీగా దిగుబడి తగ్గిపోయని విలవిలలాడుతున్న రైతన్న వడ్లు ఆరబెట్టి తేమ శాతం తక్కువ ఉంటే మద్దతు ధరకు కొనుగోలు చేస్తారని రైతు సేవా కేంద్రాల వద్దకు తీసుకు వెళితే మిల్లర్లు ఆరుదల ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని తెలుపుతున్నారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతు మనుగడే కరువు అవుతుందన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వారి స్పందించి రైతుల వద్ద ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, రేపల్లె యోగ ప్రకాష్, సింహాద్రి వెంకటేశ్వరరావు, బత్తిన రాజగోపాల్రావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో అధినాయకుల చిత్రపటానికి పాలాభిషేకం



**కోడూరు,డిసెంబర్10( వార్తా ప్రభ)** :కోడూరు మండలంలో మూడు ప్రధాన రోడ్ల శాంక్షన్ చేయడంతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మచిలీపట్నం ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చిత్రపటానికి కోడూరు ప్రధాన సెంటర్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు పవన్ కళ్యాణ్ రాకతో మహర్దశ ప్రారంభమైందని గతంలో కొన్ని సిసి రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వేయడం జరిగిందని ప్రస్తుతం కోడూరు మండలంలో ఉల్లిపాలెం - సాలెంపాలెం వయా వేణుగోపాలపురం రోడ్డు 7.851 కిలోమీటర్లు అభివృద్ధికి రూ.2.48 కోట్లు, కోడూరు - విశ్వనాధపల్లి వయా నరసింహాపురం రోడ్డు 7.399 కిలోమీటర్లు అభివృద్ధికి రూ.3.80 కోట్లు, రామకృష్ణాపురం - పాత ఉపకాలి రోడ్డు 3.114 కిలోమీటర్లు అభివృద్ధికి రూ.1.71 కోట్లు దాదాపు ఎనిమిది కోట్ల రూపాయల మూడు ప్రధాన రోడ్ల కోసం కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం తరఫున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాదారులకు ప్రసాదాలను పంపిణీ చేసిన తాడువాయి సావిత్రి



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)** అయ్యప్ప దీక్షాదారులు, భవానీలకు ప్రసాదాలను పాత శివాలయం మాజీ చైర్ పర్సన్ తాడువాయి సావిత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా శ్రీ మురళీధరన్ నంబూద్రి స్వామి వారు బుధవారం సాయంత్రం పాత శివాలయం ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ ప్రతిఏటా భవానీలకు ,అయ్యప్పలకు తమ శక్తి మేర ప్రసాదాలను పంపిణీ చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి వారు, శ్రీ కనకదుర్గమ్మ తల్లి ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలను అందజేయాలని తాము ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత మహిళా మండలి ఉపాధ్యక్షురాలు తాడువాయి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## వీరవల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రపోజల్ ను పరిశీలించిన ఆర్డీవో



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 10(వార్తాప్రభ)**వీరవల్లి నుండి రేమల్లి వెళ్లే రహదారి ఒద్దుల గేటు పై నుంచి నిర్మించే రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రపోజల్ ను గుడివాడ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహిసిల్దార్ మురళీకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఫణి కుమార్, పంచాయతీ ఈవో హరికృష్ణ, వీఆర్వో సునీల్ కుమార్, వీఆర్ ఏ కోటేశ్వరరావు,గుండపనేని ఉమావరప్రసాద్ , గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్, పీఏసిఎస్ ఛైర్మన్ కలపాల నాని బాబు, వేములపల్లి శ్రీనివాసరావు,మండాది రవీంద్ర , నళీనికాంత్, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆర్వోబీ నిర్మాణం వల్లన వీరవల్లి రంగన్నగూడెం, వేలేరు, రేమల్లి నాలుగు గ్రామాల చెరుకు రైతులు నేరుగా పంటను నేరుగా ఫ్యాక్టరీ తరలించే సౌలభ్యం ఉంటుందని పెద్దలు ,రైతులు ఆర్డీవో సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకువచ్చారు.

# ఎమ్మెల్యే రాము కృషితో.. గ్రామాల్లో త్రాగునీటి వ్యవస్థల ఆధునీకరణ

● గుడ్లవల్లేరు మండలంలో రూ.1.41 కోట్లతో మైక్రో వాటర్ ఫిల్టర్స్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. వడ్లమన్నాడు గ్రామంలో రైతులకు మినుములు పంపిణీ చేసిన పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు..




**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. ఆర్డబ్ల్యూఎస్ నిధులు రూ.1.41 కోట్లతో మండలంలోని గుడ్లవల్లేరు, మామిడి కోళ్ల, డోకిపర్రు, వడ్లమన్నాడు గ్రామాల్లోని వాటర్ వర్క్స్ వద్ద చేపట్టనున్న మైక్రో ఫిల్టర్స్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే.. ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాము ప్రజ ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ పద్దెనిమిది నెలల పాలనలో కోట్లాది రూపాయల నిధులతో గ్రామాల్లో రోడ్లు, త్రాగునీటి, సాగునీటి వ్యవస్థల అభివృద్ధితో పాటుగా అనేక ప్రజా సమస్యలను పరిష్కరించగలిగామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి సహకరిస్తూ నిధులు మంజూరు చేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సహకరిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరిలకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. త్వరలో మండలంలోని చిత్రం, కట్టవాని చెరువు, పెంజేంద్ర, గాదెపూడి, వెంతురుమిల్లి,ఉలవలపూడి గ్రామాల్లో మైక్రో ఫిల్టర్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అధికారులు చెప్పారు. వడ్లమన్నాడు గ్రామంలో ఎమ్మెల్యే రాము పర్యటనలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని గ్రామంలోని రైతులకు ఎమ్మెల్యేలు రాము, కృష్ణ ప్రసాద్ మినుములు పంపిణీ చేశారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, బిజెపి నాయకులు అట్లూరు దిలీప్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డిఇ సత్యనారాయణ, ఎ.ఈ. రూపేష్ మరియు మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

● 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం గారు.. ● మానవ హక్కుల పరిరక్షణపై మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ గుడివాడ వారి అధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు..



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మానవ హక్కులు.. ప్రతి ఒక్కరికీ సమానంగా ఉంటాయని పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు అన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మెయిన్ రోడ్‌లోని ఎస్.పి.ఎస్. మున్సిపల్ హై స్కూల్ నందు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ గుడివాడ వారి అధ్వర్యంలో బుధవారం ఉదయం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు జాతీయ, అంతర్జాతీయ చట్టాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. ఈ హక్కులను సార్వ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న పేద, బలహీన వర్గాలకు ప్రయోజనం కల్పించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలో నిరుపేదలకు, మహిళలకు, పిల్లలకు తదితరులకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ముందుకొచ్చిందని తెలియజేస్తూ.. సమస్యలు ఉన్నప్పుడు టోల్‌ఫ్రీనెం. 15100కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా సరైన ప్రణాళికలతో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధి విజయభాస్కర్, ప్యానల్ కమిటీ సభ్యుడు సాయిగణేష్, హై స్కూల్ హెడ్ ఎం శ్రీనివాసరావు, పోలీసు శాఖ ఎస్సై పి. లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

● వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా లు..




**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్లో మాదిగ ఉద్యోగులు మరియు బంధువులు ఉపకులాల ఆధ్వర్యంలో 16వ ఐక్య క్రిస్మస్ ఉత్సవ మిలాప్ 2025 వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్, గుడివాడ పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం సంఘ పెద్దలతో కలిసి జవహర్, ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజ లు క్రిస్మస్ క్యాండిల్ సర్వీస్ చేస్తూ, సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ, కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిల్లల చదువులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టి, వారి బంగారు భవితకు బాటలు వేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ పరిశుద్ధ గ్రంథం చూపిన మార్గంలో పయనించే వారే నిజమైన క్రైస్తవుడని, వారి మనసుల్లో క్రీస్తు ఉంటాడని కుమార్ రాజా అన్నారు. గొప్ప దేవుడైన క్రీస్తు దయ, కరుణ, దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ముందే వచ్చిందా అన్నట్లు నేడు జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వ్యక్తిగతంగా దేవుడు నుండి తాను ఏమీ కోరుకోనని, ప్రజలకు మంచి భవిష్యత్తు, గుడివాడ మార్పు చెందాలనే భగవంతున్నీ ప్రార్థిస్తానని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. వేడుకల్లో భాగంగా జవహర్, మరియు ఎమ్మెల్యేలు కుమార్ రాజా, రాము మరియు అతిథులు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి, భోజనం వడ్డిస్తూ క్రిస్మస్ విందును ప్రారంభించారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో సి బి సి ఎన్‌సి రాష్ట్ర కన్వీనర్ ఉప్పలపాటి ఆశీర్వాదం, ఉత్సవ మిలాప్ పెద్దలు కంచర్ల సుధాకర్, కొండమల గంగాధర్, కే జేవిక్టర్ పాల్, కంచర్ల సుధాకర్, ఉప్పల మాణిక్యాలరావు, కొడాలి బాలు, అద్దంకి మాణిక్యాలరావు, ఇంటూరి గజేంద్ర, బసలాది షేకర్, కలపాల కార్తీక్, నీరంజన్, పైడిముక్కల వంశీ, కంచర్ల సునీల్, ఆకారపు రాజేష్, మహేష్, కలపాల బాబురావు, అప్పికట్ల ఆడం స్మిత్, కందుల రాజు, జయరాజు, బావసాని యోహాను, పెద్ద సంఖ్యలో సంఘీయులు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల ఉద్యమానికి గుడివాడలో విశేష స్పందన

● సంతకాల ప్రతులను జిల్లా కార్యాలయంకు పంపించే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన కొడాలి నాని..



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. గుడివాడ నియోజకవర్గం లో సేకరించిన కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీకి పంపే కార్యక్రమం లింగవరం కే కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొడాలి నాని కోటి సంతకాల ప్రతులు వ్యాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేశారన్నారు. వీటిలో ఐదు కళాశాలలను ప్రారంభోత్సవం చేశారని, మరో ఐదు కళాశాలల పూర్తి చేయడం జరిగిందని, వాటిని 2024 ఎన్నికల్లో సందర్భంగా ప్రారంభించలేదని ఎన్నికల అనంతరం ప్రారంభిద్దామని వాయిదా వేసినట్లు కొడాలి నాని తెలిపారు. కళాశాలలకు అనుసంధానంగా ఆసుపత్రులు కూడా ఏర్పాటు చేసి ప్రారంభిద్దామని చర్యలకు తీసుకోగా వీటిని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడటం దుర్మార్గమైన చర్యగా కొడాలి నాని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి కోటి సంతకాలు సేకరించే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేసే విషయంలో పునరా ఆలోచన చేయాలని కొడాలి నాని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షులు గొర్ల శీను, పాలేటి చంటి, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మెండా కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్ట జాన్ విక్టర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, యువజన విభాగం అధ్యక్షులు మెరుగుమాల కాళీ, ఎంపిపి పెయ్యల ఆదాము, గోళ్ళ రామకృష్ణ, తోట నాగరాజు, కందుల నాగరాజు, బాజీ, అద్దెపల్లి పురుషోత్తం, షేక్ సయ్యద్, అడబాల అప్పారావు, అల్లం రామ్మోహన్, చింతాడి నాగూర్, కోటప్రోలు నాగు, దేశయరెడ్డి రామ్మోహన్ రెడ్డి, లోయ రాజేష్, సింహాద్రి రాంబాబు, ఆగస్త్య కృష్ణమోహన్, రమణ కుమార్, దుడ్డు చిన్న, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి, రమిజా, హారిక, సంధ్య, సునీత, నియోజకవర్గం లోని మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం షాపులకు ఈనెల 15న బహిరంగ వేలం..!

**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్‌లో వున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానంనకు చెందిన మేదర బజారులో వున్న షాపింగ్ కాంపెక్సులో షాపు నెం. 4, 5, 6, 7, 10 గల షాపులను 3 సం॥ కాలపరిమితికు అద్దె టెండర్ కమ్ బహిరంగ వేలం పాట ది. 15.12.2025 సోమవారం ఉ 11 గం॥లకు దేవస్థానం ప్రాంగణమునందు దేవాదాయ శాఖ అధికారులు, వ్యవస్థాపక ధర్మకర్త సమక్షములో బహిరంగ వేలం పాట జరుగును. ఆసక్తి గల వారు సదరు షాపులను చూసుకొని బహిరంగ వేలం పాటలో రు 10,000/- ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. మిగిలిన విషయములు, దేవస్థాన కార్యాలయము నందు లేదా సెల్ నెం. 9866637105 ను అడిగి తెలుసుకొనవచ్చునని ఆలయ ఈ.ఓ. యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) తెలియచేసినారు.

# కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

● మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ గుడివాడ శాఖ వారీ అధ్వర్యంలో శిక్షణా తరగతులు..



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** బుధవారం మధ్యాహ్నం స్థానిక గరల్స్ హై స్కూల్ లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ వారీ అధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాసెస్ నిర్వహించారు. అధ్యక్షుడు దండమూడి సీతారామ స్వామి మాట్లాడుతూ క్రమశిక్షణ, చదువు యొక్క ప్రాధాన్యతను, స్త్రీలు సాధించిన ఘనతను వివరించారు. గరల్స్ హైస్కూల్ హెడ్ మిస్ట్రెస్ ప్రమీలా మానవతా సేవాసంస్థ వారికి సహకిరంచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ దండమూడి జయలక్ష్మి, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ లు ప్రసంగించారు. మరియు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సామి రామమోహనరావు, మానవతా సభ్యులు బ్రహ్మయ్య, వీరమాచనేని శైలజ, తిరుమల గుప్తా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల అందుబాటులోకీ యూరియా..



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్ల పాడు వ్యవసాయ పరపతి సంఘం లో రైతుల కోసం యూ రియా అందుబాటులో కీ వచ్చింది.. వ్యవసాయ పర పతి సంఘం అధ్యక్షులు అత్తు లూరి అచ్యుతరావు, కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో బుధవారం రైతు లకు యూ రియా పంపిణీ చేయగా రైతులు వివిధ వాహానాలల్లో వారి పొలాలకు తీసుకు వెళ్తున్నారు...



గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్ నందివాడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనకి నిర్వహించి స్టేషన్ రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లో ఉన్న క్రైమ్ వాహనాలను తనిఖీ చేసి అన్ని సక్రమముగా ఉన్నట్లు, స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును అభినందించారు. సిబ్బందిని ఉద్యోగ సమయములో బాధ్యతగా వ్యవహరించాలని, పిటిషనర్ లతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలనీ సూచించారు.

**-గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :**

# జాతీయ కరాటే పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థి.. ప్రతిభ



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** ఈ నెల 7వ తేదీన గుంటూరు లోని ఎన్.టి.ఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియం నందు జాతీయ ఓపెన్ కరాటే పోటీలలో గుడివాడకు చెందిన డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థి ఘనమైన ప్రతిభ చాటాడు. 14 సంవత్సరముల లోపు బాలుర వ్యక్తిగత కుమితె విభాగములో 8వ తరగతి విద్యార్థి ఎమ్. హర్షిత్ చౌదరి ద్వితీయ స్థానం సాధించాడు. గెలుపొందిన విద్యార్థినీ మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు..

## -గుడివాడ 2 టౌన్ సి.ఐ. జెఆర్‌కె హనీష్



**గుడివాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హెూటల్స్, లాడ్జిల యజమానులు మరియు మేనేజర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు, నిబంధనలు మరియు భద్రతా చర్యలను గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జెఆర్‌కె హనీష్, సబ్ ఇన్స్పెక్టర్ పి. లోవరాజు లు వివరించారు. సమావేశంలో ప్రతి లాడ్జ్‌కి నోటీసులు కూడా అందజేయబడగా, అక్రమ కార్యకలాపాలకు పాల్పడకుండా స్పష్టంగా హెచ్చరికలు ఇచ్చారు లాడ్జిల్లో వసతులు పొందుతున్న వ్యక్తులు వివరాలు సరిగా నమోదు చేసి, అనుమానాస్పద వ్యక్తులపై వెంకటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పౌరుల భద్రత. శాంతి భద్రత పరిరక్షణ దృష్ట్యా పోలీసు విభాగం ఈ సమావేశం ఏర్పాటు చేయబడినదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ ఇన్స్పెక్టర్ జెఆర్‌కె హనీష్ పేర్కొన్నారు.




# సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలి

## -పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు లీలావతి





**విజయవాడ,డిసెంబర్ 10 (వార్తాప్రభ) :** క్రీ.పూ. 539 లో బాబిలోనియా త్రవ్వకాలలో లభించిన మట్టి పలకలపైన రాజు సైరస్ ది గ్రేట్ బానిసలందరికీ స్వేచ్ఛ ను ప్రసాదించినట్లు లిఖించబడిందని, చరిత్ర లో ఇదే తొలి మానవ హక్కుల ఆనవాళ్లని తెలుపుతుందని విజయవాడ పాయకకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతి అన్నారు. బుధవారం శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిజిటల్ స్వేచ్ఛ - 21వ శాతాబ్దపు నూతన మానవ హక్కులు అంశం పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు.ఆధునిక కాలంలో పరిఢవిల్లుతున్న డిజిటల్ యుగంలో నూతన మానవ హక్కుల గురించి మాట్లాడుతూ వ్యక్తులు నేడు తమ ఆర్థిక, సామాజిక, కుటుంబ వ్యవహారాలన్నింటిని ఇంటర్నెట్ ద్వారా నే నిర్వహిస్తున్నారన్నారు. అయితే దీనిలో సాంకేతిక విద్యావంతులు ఆయా అవకాశాలు అఃదిపుచ్చుకోవడం లో ముందు ఉండగా, ఆ పరిజ్ఞానం లేనివారు వెనుక బడుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన ఇంటర్నెట్ నేటికీ అందుబాటులో లేకపోవడం ఇదొక సరికొత్త అసమానత గా మారిందని, డిజిటల్ పరిజ్ఞానం వలన అన్ని సేవలు ఆన్ లైన్ ద్వారా నిర్వహించడం వలన ఎంతో ఖర్చు, శ్రమ తగ్గిందన్నారు. అయితే ఇదే సమయంలో ఆ పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరాల రేటు పెరిగిందని, ఆనతి లైన్ హెరాస్మెంట్, బుల్లీయింగ్, తప్పు సమాచారం ప్రసారం చేయడం, ఎకౌంట్ ల నుండి డబ్బు కాజేయటం వంటి నేరాలు పెరిగిపోయాయని అన్నారు. భారత దేశంలో ప్రతి పదినిమిషాలకు ఒక సైబర్ నేరం జరుగుతుందని నివేదిక లు తెలుపుతున్నాయన్నారు. దీని నివారణకు విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, కుటుంబ సభ్యులను తోటి వారిని ఈ విధమైన నేరాల పట్ల అప్రమత్తం చేయాలన్నారు.భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని ఒక సైబర్ సైన్యం గా మారి సమాజం పట్ల బాధ్యత తో వ్యవహరించాలని డాక్టర్ లీలావతి సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీ ఫోన్లకు వచ్చే మెస్సెజ్లనుక్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే సమాధానం గాని క్లిక్ చేయడం గాని చేయాలన్నారు. అలా చేయకుండా క్లిక్ చేస్తే మీ బ్యాంకు అక్కోంట్లో ఉన్న డబ్బు మాయమైపోతుందన్నారు.కళాశాలలో విద్యార్థినులకు నిర్వహించిన పోటీలలోని విజేతలైన విద్యార్థినులకు సర్టిఫికెట్ లను లీలావతి, సుబ్రహ్మణ్య కుమార్ లు అందచేశారు.అనంతరం దుశ్శాలువా, జ్ఞాపిక తో సత్కరించినందుకు డాక్టర్ లీలావతి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సరళ, మంజుల,శశి, శ్యామల, హిమజ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

